# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం


**పంచాంగం - 11 జనవరి 2026 - ఆదివారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - హేమంత ఋతువు
పుష్య మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:52
సూర్యాస్తమయం - సా. 5:55
తిథి - అష్టమి ఉ. 10:21 వరకు
తరువాత నవమి
సంస్కృత వారం - భాను వాసరః
నక్షత్రం - చిత్తా సా. 6:08 వరకు
తరువాత స్వాతి
యోగం - సుకర్మ సా. 5:26 వరకు
కరణం - కౌలవ ఉ. 10:21 వరకు, కౌలవ ఉ. 10:21 వరకు
వర్జ్యం - రా. 12:28 నుండి రా. 2:16 వరకు
దుర్ముహూర్తం - సా. 4:26 నుండి సా. 5:10 వరకు
రాహుకాలం - సా. 4:32 నుండి సా. 5:55 వరకు
యమగండం - మ. 12:24 నుండి మ. 1:46 వరకు
గుళికాకాలం - మ. 3:09 నుండి సా. 4:32 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 5:16 నుండి ఉ. 6:04 వరకు
అమృత ఘడియలు - ఉ. 11:06 నుండి మ. 12:52 వరకు
అభిజిత్ ముహూర్తం - మ. 12:01 నుండి మ. 12:46 వరకు


సంపుటి: 3 సంచిక: 104 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ ఆదివారం, జనవరి 11 2026 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,




## సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

- సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొననున్న మోడీ

**అహ్మదాబాద్,జనవరి 10 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు మిగతా2లో...

## హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

**అమెరికా విదేశాంగ శాఖ కీలక నిర్ణయం**





**వాషింగ్టన్,10 :** అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ తాజాగా వెల్లడించింది. కొత్త రేట్స్ మార్చ్ 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. హెచ్-1బీ, ఎల్-1 సహా మిగతా2లో...

# వైద్యులు సామాజిక బాధ్యత మరవ వద్దు

**సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలి**

**ఫెలోస్ ఇండియా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,జనవరి 10 :** ప్రజలు, సమా జంపై వైద్యులు తమ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని.. అయితే, ప్రజల నాడి పట్టుకోవడం మరిచిపోవద్దని సీఎం సూచించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి మిగతా2లో...



## వైద్యులు బిజీగా ఉన్నా...పేదలను విస్మరించరాదు

**ఒక్కరోజైనా గ్రామాలకు తరలి సేవలు అందించాలి**

**రంగరాయ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులతో పవన్**

**కాకినాడ,జనవరి 10 :** వైద్యులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒక్క రోజైనా గ్రామీణ, గిరిజన ప్రాంతా లకు వెళ్లి నిరుపేద లకు సేవ అందించాలని వైద్య విద్యార్థుల నుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోరారు. వైద్య వృత్తి కేవలం ఒక ఉద్యోగం కాదని, అది మాన వత్వంతో కూడిన దైవ కార్యమని పవన్ అన్నా రు. పవన్ కల్యాణ్ శనివారం కాకినాడలో రంగ రాయ మెడికల్ కాలేజ్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పూర్వ విద్యార్థులు మిగతా2లో...



## పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం

**విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి రూ.5 వేల కోట్లు**

**ప్రీ బడ్జెట్ బేటీలో ఆర్థికమంత్రిని కోరిన ఎపి ఆర్థిక మంత్రి పయ్యావుల**




**న్యూఢిల్లీ,జనవరి 10:** రాజధాని అమరావతి నిర్మాణం, నదుల అనుసంధానం, రాయలసీమ ప్రాంతీయ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. కేంద్ర ప్రీ బ్జడెట్ భేటీలో ఈ మేరకు పలు ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలి. నదుల అనుసంధానానికి చేయూత ఇవ్వడంతో పాటు, పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయండని కోరారు. పోలవరం - నల్ల మల సాగర్ ప్రాజెక్టుకు వచ్చే బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలి. రాజస్థాన్‌లో 11 నదులను అనుసంధానం చేసే రూ.40 వేల కోట్ల ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. అదే తరహాలో.. కరవు పీడిత ప్రాంతాలకు మిగతా2లో...

## మహిళా ఐఎఎస్‌పై తప్పుడు కథనాలు తగవు

**ఇలాంటి కథనాలతో ఆత్మస్థయిర్యం దెబ్బతీయవద్దు**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు**




## తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

**ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి**

**హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటుకు సహకరించండి**

**మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి**

**ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి**



**న్యూఢిల్లీ,జనవరి 10 :** ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో బడ్జెట్ సన్నాహక సమావేశం కొనసాగుతుంది. ఈ సమావేశంలో తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. అంతకుముందుకు ఈ సమావేశంపై డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర అవసరాలు, రాష్ట అంశాలపై సమావేశంలో మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం

**రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్**

**నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం**




**హైదరాబాద్,జనవరి 10 :**రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నా రని కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు మిగతా2లో...

## మహిళా అధికారిపై తప్పుడు వార్తలు

**వారి కుటుంబాలు ఎంతగా బాధపడతాయో తెలియదా..?**

**కొడుకు చనిపోవడంతోనే నేను సగం చచ్చిపోయా..?**

**మీడియా కథనాలపై మంత్రి కోమటిరెడ్డి అసహనం**




## మేడారం జాతరలో పక్కాగా వైద్య సౌకర్యం

- భక్తులకు తక్షణ సేవలు
- అందించేలా ప్రణాళిక
- జాతరలో భక్తుల సంఖ్యకు
- అనుగుణంగా మెడికల్ క్యాంపులు
- వైద్యాధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం



**హైదరాబాద్,జనవరి 10 :**మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి మిగతా2లో...

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# మహిళా అధికారిపై తప్పుడు వార్తలు

**హైదరాబాద్,జనవరి 10 :** కొందరు మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. కుటుంబాలను ఇబ్బందిపెట్టేలా రాతలు రాయొద్దని హితవు పలికారు. మహిళా ఐఏఎస్‌పైనా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం కావడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని.. అలాంటి వారిపై అభాండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షిస్తాడు' అని అన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రోడ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

బాటిల్ నెక్ ప్లేస్ ఉన్న వద్ద జామ్ ఎక్కువ అవుతోందన్నారు. ఈసారి 12 లక్షల వాహనాలు వెళతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఈరోజు నుంచి ట్రాఫిక్ జామ్ ఉంటుందని.. రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు టోల్ ఛార్జీ లేకుండా గేట్ ఎత్తేయాలని చెప్పామని అన్నారు. ప్రత్యామ్నాయ రూట్స్‌లో ప్రయాణికులు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్జర్గ÷న్సీ కోసం ఒక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదం జరిగితే అవసరమైతే హెలికాప్టర్‌లో హాస్పిటల్‌కు తరలిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# వైద్యులు బిజీగా ఉన్నా...పేదలను విస్మరించరాదు

(మొదటి పేజీ తరువాయి)

రూ.10.11కోట్లతో నూతన భవనాన్ని నిర్మించడానికి ముందుకు రావడం ఎంతో అభినందించాల్సిన విషయం అన్నారు. ప్రతి కళాశాల పూర్వ విద్యార్థులు ఇలా ఆలోచిస్తే ఏ కళాశాలా ప్రైవేటు పరం కాదని, యువతలో విశాల దృక్పథం రావాలని ఆకాంక్షించారు డిప్యూటీ సీఎం పవన్. విద్యావంతులు కులమతాలకు అతీతంగా సమాజం గురించి ఆలోచించాలని, ఇరుకు మనస్తత్వాలు అభివృద్ధికి ఆకటంగా మారుతాయని పవన్ కల్యాణ్ అన్నారు. అరకు ప్రాంతంలో సికిల్ సెల్ అనీమియా బాధితుల కోసం దాతల సహకారంతో బ్లడ్ బ్యాంక్ నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఇదే సందర్భంగా రాంకోసలో ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య నిపుణులు తమ సేవలు విస్తరించాలని సూచించారు. విద్యావంతులు కులమతాలకు అతీతంగా ఆలోచించాలని డిప్యూటీ సీఎం కోరారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారంటూ పవన్ ప్రశంసించారు. వైద్యులు మానవతాదృక్పథంతో ప్రజా సేవ చేయాలని సూచించారు. డాక్టర్లు.. ఎంత బిజీగా ఉన్నా నెలలో ఒకసారైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లాలన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించి.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్దగడ్డ కాలువపై పవన్ ఆదేశాలతో రూ.3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్‌లో ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు చెప్పారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు.

# పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం

(మొదటి పేజీ తరువాయి)

తాగునీరు, పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు రూ.58,700 కోట్ల ప్రాథమిక అంచనాలతో చేపట్టే... పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు కేంద్రం తోడ్పాటు అందించాలని పయ్యావుల కేశవ్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో రెవెన్యూ గ్రాంటులు మంజూరు చేయాలి. సాస్కి, పూర్వోదయ పథకాల కింద నిధులు కేటాయించాలని అన్నారు. ఏప్రిల్ 1 నుంచి 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమల్లోకి వస్తున్నందున అత్యధిక రెవెన్యూ గ్రాంట్లతో పాటు, భారీ మొత్తంలో పన్నుల పంపిణీ చేయాలి. సాస్కి పథకం కింద రాష్ట్రాల్లో మూల ధన పెట్టుబడులకు ప్రత్యేక సాయం చేయాలన్న కేంద్రం నిర్ణయం శుభ పరిణామం. ఈ పథకం కింద వచ్చే ఏడాది కూడా అధిక కేటాయింపులు కొనసాగించాలి. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాధి కల్పించే ప్రాజెక్టులకు అనుగుణంగా పూర్వోదయ మార్గదర్శక సూత్రాలను అమలు చేయాలి. వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో సూచించారు.

దీనిలో భాగంగా.. రాయలసీమ హార్టికల్చర్ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలి. వచ్చే మూడేళ్లలో రూ.41 వేల కోట్లతో రాయలసీమ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయడం వల్ల అది అంతర్జాతీయ హార్టి కల్చర్ కేంద్రంగా మారుతుందన్నారు. గతేడాది కేంద్రం అందించిన రూ.15 వేల కోట్లతో అమరావతి నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. కేంద్ర నిధులకు తోడు.. హడ్కో, నాఫెడ్ ఎజెన్సీల నుంచి లభించే నిధులు రెండో దశలో కూడా అందేందుకు తొడ్పాటు అందించాలి.

# మేడారం జాతరలో పక్కాగా వైద్య సౌకర్యం

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు. భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్షేమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఃజాతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ ? మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అయితే.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు. గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే పేషెంట్లను ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో నెల రోజుల పాటు డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. చిన్నపిల్లల మందుల దగ్గరి నుంచి పాముకాటు విరుగుడు ఇంజెక్షన్ల వరకు 248 రకాల మందులు, సర్జికల్ సామాగ్రిని ద్వారా ముందస్తుగానే సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే జనవరి 25వ తేదీ నుంచి అన్ని వైద్య శిబిరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ప్రణాళిక రూపొందించా మన్నారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుద్ధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి?ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయనం గాని సంక్షోభంలోకి నెడుతూ.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను? ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు కేటీఆర్ సవాలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ తరఫున చేసుకోవాల్సిన ఏర్పాట్లను ప్రజల ముందు ఉంచాల్సిన వివిధ అంశాలను కేటీఆర్ ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలియజేశారు. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రతి మున్సిపాలిటీలోని క్షేత్రస్థాయి పరిస్థితులపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను, అధికార దుర్వినియోగాన్ని తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని.. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ మరింత మెరుగైన

# సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు. సోమనాథ్ ఆలయంపై 1026లో గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల ఓంకార (క్షప) ఉచ్ఛరణ కార్యక్రమంలో పాల్గొనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు. సర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్నిర్మాణం జరిగి భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం. సంపూర్ణ విశ్వాసం, ఉత్సుకత, భక్తితో యావద్దేశం స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను జరుపుకొంటోంది' అని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. సోమనాథ్ ఉత్సవాల్లో భాగంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరిగే శౌర్యయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గోనున్నారు. సోమనాథ్ ఆలయాన్ని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న యోధుల సంస్మరణగా ఈ శౌర్యయాత్ర నిర్వహిస్తున్నారు. ధైర్యం, త్యాగం, శౌర్యానికి ప్రతీకలుగా 108 అశ్వాలు ఈ యాత్రలో పాల్గొంటాయి. సాయంత్రం జరిగే ఓంకార మంత్రోచ్ఛరణ కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. ఆలయ చరిత్ర, భారతదేశ సమున్నత ఆధ్యాత్మిక విలువలపై జరిగే పబ్లిక్ ప్రోగ్రాంలో ఆయన ప్రసంగిస్తారు.

# హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

పలు రకాల వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను వేగవంతం చేసేందుకు అమెరికా ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును చార్జ్ చేస్తుంటుంది. హెచ్-1బీ లాంటి వీసాల విషయంలో గతంలో 2,805 డాలర్లుగా ఉన్న ప్రీమియం ఫీజు ప్రస్తుతం 2,965కి పెరిగింది. విదేశీ ఉద్యోగుల వీసా దరఖాస్తు పరిశీలనను వేగవంతం చేసేందుకు అమెరికా సంస్థలు ఈ ఫీజును చెల్లిస్తుంటాయి. ఇక ఎఫ్-1, జే-1వంటి వీసాల ప్రీమియం ఫీజు కూడా 1,965 డాలర్ల నుంచి 2,075 డాలర్లకు పెరిగింది. 2023 జూన్ నుంచి 2025 జూన్ మధ్య కాలంలో పెరిగిన ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ పేర్కొంది. జాబ్స్ మారే వారు, వీసాలను రెన్యూవల్ చేసుకునే విదేశస్తులపై ఈ పెంపు భారం పడనుంది. ఫీజు పెంపుతో వచ్చే అదనపు నిధులతో తమ కార్యకలాపాలను మరింత సరళతరం చేసేందుకు వినియోగిస్తామని ప్రభుత్వం తెలిపింది. వీసా దరఖాస్తుల బ్యాక్‌లాగ్స్ తగ్గడంతో పాటు వీసా దరఖాస్తుల పరిశీలన ఇతర సేవలు మరింత వేగవంతం అవుతాయని చెప్పింది. వీసా సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ధరలు సరిదిద్దడమే తమ లక్ష్యమని కూడా వెల్లడించింది. వలసల కట్టడికి ఇప్పటికే అమెరికా ప్రభుత్వం వివిధ మార్గాలను అనుసరిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. వీసా నిబంధనలు ఉల్లంఘిస్తే చిక్కులు తప్పవని ఇటీవల భారతీయ ఎంబసీ ఎక్స్ వేదికగా హెచ్చరించిన విషయం తెలిసిందే.

# తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ఆర్థికమంత్రి దృష్టికి తీసుకెళ్తానని? వాటి పై ప్రతిపాదనలు ఇస్తామని అన్నారు. రాష్ట ప్రయోజనాలకు సంబంధించి (విద్య) యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు, వైద్యం ,మౌలిక సదుపాయాలపై సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. తెలంగాణలో నిర్మించే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, రీజనల్ రింగ్ రోడ్, మూసి ప్రక్షాళన, మెట్రో రైలు , జాతీయ ఉపాధి హామీ పథకం , యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటుకు ఆర్థిక సహకారాన్ని కోరుతామన్నారు.

# వైద్యులు సామాజిక బాధ్యత మరవ వద్దు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాలసీలు మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని.. సూచనలు ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు.. వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలా మంది ప్రాణాలు కాపాడగలరని సీఎం అభిప్రాయపడ్డారు. తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ.. సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని సీఎం అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

# మహిళా ఐఏఎస్‌పై తప్పుడు కథనాలు తగవు

- ఇలాంటి కథనాలతో ఆత్మస్థయిర్యం దెబ్బతీయవద్దు
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

**హైదరాబాద్,జనవరి 10** తెలంగాణకు చెందిన మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారమవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చ చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవానికి దూరంగా కథనాలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఎంతో కష్టపడితే తప్ప మంత్రులు ఈ స్థాయికి చేరుకోరని.. అలాంటి వారిపై మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను ప్రచురించడం మానేయాలని విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా? అని ప్రశ్నించారు. రాముడి పేరును వాడుకునే హక్కు బీజేపీకి ఎక్కడిదని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం మంచిది కాదని హితవు పలికారు. ఓట్ల కోసం దేవుడిని వాడుకోవడం సరికాదని చెప్పుకొచ్చారు మహేశ్ కుమార్ గౌడ్. 'కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణా యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మేం రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తాం. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్‌రావు బాధపడుతున్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తాం, పంచాయతీ ఎన్నికల్లో 70 శాతం స్థానాలు గెలిచాం. కంటోన్‌మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచాం. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోందన్నారు. పేర్లు మార్చడం వల్ల ప్రజలకు వచ్చేదేమీ లేదు. పేర్ల మార్పునకు ముందు ఆయా జిల్లాలకు ఏమేం చేశారో చెప్పాలి. ప్రజల దృష్టి మళ్లించేందుకే పేరు మార్పు అంశాన్ని తెరపైకి తెస్తున్నారు' అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# మహిళా అధికారుల బదిలీపై మంత్రి కోమటిరెడ్డి ఏం చెప్పారంటే



**హైదరాబాద్, జనవరి 10:** మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం అవడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని.. అలాంటి వారిపై అబండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.అప్పుడే సగం చనిపోయా. ఇబ్బంది పెట్టొద్దు.రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షస్తాడు' అని అన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు.సినిమా టికెట్ల ధరల పెంపుపై.సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. అవసరమైతే హెలికాప్టర్‌లో తరలిస్తాం. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రోడ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బాటిల్ నెక్ ప్లేస్ ఉన్న వద్ద జామ్ ఎక్కువ అవుతోందన్నారు. ఈసారి 12 లక్షల వాహనాలు వెళతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఈరోజు నుంచి ట్రాఫిక్ జామ్ ఉంటుందని.. రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు టోల్ ఛార్జీ లేకుండా గేట్ ఎత్తేయాలని చెప్పామని అన్నారు. ప్రత్యామ్నాయ రూట్స్‌లో ప్రయాణికులు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ కోసం ఒక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదం జరిగితే అవసరమైతే హెలికాప్టర్‌లో హాస్పిటల్‌కు తరలిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# భూ భారతి పేరుతో ఏజెంట్ల దందా ఏకంగా




**జనగామ, జనవరి 10:** గతంలో ధరణి.. ప్రస్తుతం భూ భారతి.. పేరు ఏదైతేనేం వారి వసూళ్లకు అంతు ఉండదు. తాము చేసిందే స్లాటు, చెప్పిందే రేటు అన్నట్లుగా వైఖరి ఉంటుంది. డాక్యుమెంట్ రైటర్లు, స్లాట్ బుకింగ్ ఏజెంట్లు, మీ సేవా కేంద్రాలు. చేసే పని ఒకటే అయినా వసూళ్లలో మాత్రం ఎవరి తీరు వారిదే. భూముల క్రయ విక్రయాల్లో వారిదే కీలకం. అధికారులకు, క్రయవిక్రయదారులకు వారదిగా ఉంటూ అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. భూ భారతి పోర్టల్ ద్వారా అక్రమాలకు పాల్పడ్డ వైనం జిల్లాలో వెలుగుచూడగా స్లాట్ బుకింగ్ కేంద్రాలు, మీసేవా కేంద్రాల్లో వసూళ్లు, వాటి పని తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.అమాయకులే లక్ష్యంగా..భూముల క్రయ విక్రయాలకు వచ్చే అమాయకులు, అవసరార్థులే లక్ష్యంగా కొందరు డాక్యుమెంట్ రైటర్లు, స్లాట్ బుకింగ్ ఏజెంట్లు అక్రమ దందాకు తెరలేపుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. భూముల క్రయవిక్రయాలు జరగాలంటే మొదటగా తమకు అనుకూలమైన తేదీలో స్లాట్‌ను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ స్లాట్‌లను సొంతంగానూ చేసుకునే అవకాశం ఉంటుంది. కానీ, చాలా మందికి అవగాహన లేకపోవడంతో డాక్యుమెంట్ రైటర్లను, మీసేవా కేంద్రాలను ఆశ్రయిస్తుంటారు. వీరు స్లాట్ బుక్ చేసి డాక్యుమెంట్ ఫైల్ తయారు చేసి తహసీల్దార్ వద్దకు పంపిస్తారు. తహసీల్దార్ దీనిని పరిశీలించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారు. కాగా, ఈ పనికి మీ సేవా కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రూ.200 చొప్పున తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని చోట్ల మీసేవా కేంద్రాల్లో జీఎస్టీ, ఇతర ట్యాక్స్‌ల పేరుతో రూ.300 వరకు తీసుకుంటుండగా ప్రైవేటుగా పెట్టుకున్న స్లాట్ బుకింగ్ కేంద్రాల నిర్వాహకులు మాత్రం రూ.1000 నుంచి రూ. 1500 పైనే తీసుకుంటున్నా రన్న ప్రచారం ఉంది.జిల్లాలో కొన్ని చోట్ల స్లాట్ బుకింగ్ ఏజెంటు చలాన్ రశీదులను ఎడిట్ చేసి ఎక్కువ మొత్తంలో తీసుకుంటున్నా రన్న ప్రచారం జరుగుతోంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంపు డ్యూటీకి సంబంధించిన ప్రింట్ అవుట్ తీసిన తర్వాత ఉదాహర ణకు దానిపై రూ.10వేలు ఉంటే దానిని స్కాన్ చేసి రూ.20 వేలుగా మార్చి తిరిగి ప్రింట్ తీసి ఇస్తున్నారన్న ఆరోపణలు వినిపి స్తున్నాయి. రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీల ఛార్జీలపై పూర్తిగా అవగాహన లేని వారి విషయంలో ఈ విధంగా వ్యవహరి స్తున్నారని తెలుస్తోంది. దీనితో పాటు ఆధార్ కార్డులో తప్పిదా లున్నాయని, వాటిని సరిచేయాలంటే ఎక్కువ డబ్బులు కావాల ంటూ అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈక్రమ ంలో కొన్ని చోట్ల తహసీల్దార్ల పేర్లు చెప్పి వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారి స్లాట్ బుక్ అయితే ఆ రోజుకు రిజిస్ట్రేషన్ జరగాల్సిందే. లేనిపక్షంలో స్లాట్ రద్దవుతుంది. స్లాట్ రద్దు అయి తే ఒకసారి చెల్లించిన రిజిస్ట్రేషన్ చార్జీలు తిరిగి రావు. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు క్రయ విక్రయదారులను భయపెట్టి మరీ అదనంగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ ఆగుతుందన్న భయంతో అడిగినంత ఇస్తున్నారన్న ప్రచారం ఉంది. ఒక్కో డాక్యుమెంట్ బయటకు రావాలంటే కొందరు ఏకంగా రూ.3000 వరకు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# టార్గెట్ మున్సిపోల్స్ బీఆర్ఎస్ ప్రత్యేక కార్యాచరణ




**హైదరాబాద్, జనవరి10:** తెలంగాణలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జిల్లాల వారీగా వరుస సమీక్షలతో కేడర్‌లో జోష్ నింపుతున్నారు. ఈ క్రమంలోనే పట్టణ ప్రాంతాల్లో తన పట్టును నిరూపించుకోవడానికి బీఆర్ఎస్ శతవిధాలా ప్రయత్నిస్తోంది. కేటీఆర్ పర్యటనలతో గులాబీ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.టార్గెట్ మున్సిపోల్స్..మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ దూకుడు ప్రదర్శిస్తోంది. కేటీఆర్ వరుస సమీక్ష సమావేశాలు మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో తిరిగి పట్టు సాధించాలని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పక్కా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా కేటీఆర్ నేరుగా రంగంలోకి దిగి క్షత్రస్థాయి నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు.సన్నాహక సమావేశాలు. తెలంగాణలోని ఉమ్మడి జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. స్థానిక సమస్యలు, పార్టీ బలాబలాలపై కేటీఆర్ చర్చిస్తున్నారు. వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఇప్పటికే కీలక నేతలు, మాజీ ఎమ్మెల్యేలతో సమావేశమై ఎన్నికల వ్యూహాలను ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో (శనివారం) సమావేశం కానున్నారు. కీలక నేతలకు మున్సిపల్ ఎన్నికలపై దిశానిర్దేశం చేయనున్నారు. అభ్యర్థుల ఎంపిక, ప్రచార శైలిపై కీలక సూచనలు ఇవ్వనున్నారు.కాంగ్రెస్ పాలనపై అస్త్రాలు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నిర్ణయించుకుంది. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పట్టణాల్లో ఒక్క రూపాయి కూడా అభివృద్ధి పనులకు ఖర్చు చేయలేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మార్చుకో వాలని భావిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన మిషన్ భగీరథ, పలు పథకాల నిర్వహ ణను కాంగ్రెస్ గాలికొదిలేసిందని విమర్శిస్తున్నా రు.పంచాయతీ ఎన్నికల స్ఫూర్తితో.. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తమ మద్దతుదా రులు మంచి ఫలితాలు సాధించారని, అదే ఊపును మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగిస్తామని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు. పట్టణ ఓటర్లు ఎప్పుడూ అభివృద్ధిని కోరుకుంటారని తమవైపే ఉంటారని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి జరిగిందనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని భావిస్తున్నారు.

# డ్రగ్ కంట్రోల్ హెచ్చరిక పిల్లలకు ఈ సిరప్ వాడకండి




**హైదరాబాద్:** తెలంగాణలో పిల్లల ఆరోగ్యం విషయంలో ఆందోళన కలిగించే పరిణామం వెలుగులోకి వచ్చింది. చిన్నారుల్లో అలర్జీ, దురద, జలుబు చికిత్స కోసం విస్తృతంగా వాడుతున్న "ాశ్రీఎశీత్-ఖఊఆ సిరప్ వాడకాన్ని ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని సూచించింది. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నిర్వహించిన రసాయన పరీక్షల్లో ఈ మందులో ప్రమాదకరమైన ఎథిలీన్ గ్లైకాల్ పదార్థం అధికంగా ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది.ఈ మందు ప్రత్యేకంగా ాూ-24002 అనే బ్యాచ్‌లో సమస్య ఉన్నట్లు గుర్తించారు. బీహార్‌లోని హాజీపూర్‌లో ఉన్నఈ సిరప్‌ను తయారు చేసింది. ల్యాబ్ టెస్టులో ప్రమాదకర రసాయనం మమేరులో ఉన్నట్లు గుర్తించడంతో కుజణాజూ అత్యవసర నోటీసు పంపింది.దీనితో తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు రాష్ట్రంలోని అన్ని ఫార్మసీలు, మెడికల్ స్టోర్లు, ఆసుపత్రులకు స్టాప్ యూజ్ నోటీస్ జారీ చేశారు. ఈ బ్యాచ్ సిరప్‌ను వెంటనే విక్రయం నిలిపివేయాలని, ఉన్న స్టాక్‌ను సంస్థకు తిరిగి తీసుకునే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూటర్లు, హోల్‌సేలర్లు స్టాక్‌ను పూర్తిగా ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు.సాధారణంగా పిల్లలలో మంట, దురద, అలర్జీ వల్ల వచ్చే జలుబు వంటి సమస్యలకు ఈ సిరప్ ఎక్కువగా ఇచ్చే అవకాశం ఉంది. కానీ ఇందులోని ఎథిలీన్ గ్లైకాల్ అనే రసాయనం శరీరంలో చేరితే కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉంది. చిన్నారులకు ఇది మరింత ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.అధికారులు ప్రజలకు సైతం సూచనలు జారీ చేశారు. ఇళ్లలో సిరప్ ఉంటే వెంటనే వాడకం నిలిపివేయాలని, షాప్‌లు లేదా ఆసుపత్రుల్లో కనిపిస్తే సంబంధిత ఫార్మసిస్ట్‌లకు లేదా డ్రగ్స్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలు అవసరమైతే వైద్యుల సలహా తీసుకుని పిల్లలకు ప్రత్యామ్నాయ మందులను మాత్రమే వాడాలని సూచించారు.

# దగ్గుబాటి కుటుంబంపై తప్పుడు వార్తలు రాస్తే చర్యలు తప్పవు



**హైదరాబాద్,** దగ్గుబాటి కుటుంబంపై వచ్చిన తప్పుడు వార్తలను ప్రముఖ నిర్మాత డి.సురేశ్ బాబు ఖండించారు(. ఈ నెల 2న న్యాయ స్థానంలో హాజరు కావాలన్న వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాలను వక్రీకరించి ఇలాంటి కథనాలు ప్రచురించారని ఆయన ఆరోపించారు. తాను వ్యక్తిగతంగా హాజరు కానవసరం లేదని కోర్టు ఇప్పటికే వెల్లడించిందని పేర్కొన్నారు. నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీకి ఎలాంటి కారణాలూ లేవని న్యాయస్థానం తెలిపిందని చెప్పారు సురేశ్ బాబు.ఇలాంటి తప్పుడు కథనాలు ప్రచురితం కావడంపై సురేశ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. 'సంచలనాత్మక కథనాలతో ప్రజలను తప్పుదారి పట్టించడం ఆవేదన కలిగిస్తోంది. ఇలాంటి తప్పుడు ప్రచురణలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అని ఆయన హెచ్చరించారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తిగా నమ్మకముందని స్పష్టం చేశారు. మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అధికారిక రికార్డులు పరిశీలించాలని ఈ సందర్భంగా నిర్మాత విజ్ఞప్తి చేశారు. ఎక్కడా తమకు నాన్‌బెయిలబుల్ వారెంట్ ఇష్యూ చేస్తామని చెప్పలేదని చెప్పుకొచ్చారు. గతంలోనూ.2017లో టాలీవుడ్ డ్రగ్స్ కేసు సమయంలోనూ.. తన కొడుకులు రానా, అభిరామ్‌లకు డ్రగ్స్ కేసులో ప్రమేయం ఉన్నట్టు పుకార్లు రాగా.. నాడు వాటిని కొట్టిపారేశారు సురేశ్ బాబు. అలాగే భూ వివాదాలపైనా కొన్ని వార్తలు రాగా.. అవి తమ వ్యక్తిగత సమస్యలనీ.. వాటిని బహిరంగంగా చర్చించకుండా వ్యక్తిగతంగా పరిష్కరించుకుంటామని, పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారాయన. మొత్తంగా.. దగ్గుబాటి కుటుంబంపై వచ్చే ఊహాగానాలు, తప్పుడు వార్తలను సురేశ్ బాబు ఎప్పటికప్పుడు ఖండిస్తూ, నిజానిజాలను వివరించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఇది ప్రజా పాలన కాదు పనికిమాలిన పాలన
## రేవంత్ పాలనపై నిరుద్యోగుల ఆగ్రహం



**హైదరాబాద్ :** రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ సర్కారు పాలనపై నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డిది ప్రజాపాలన కాదని, పనికిమాలిన పాలన అని మండిపడుతున్నారు. ఎన్నికల సందర్భంగా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను రేవంత్ సర్కారు నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ.. ఇవాళ నిరుద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించతలపెట్టారు. చిక్కడపల్లి నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ వరకు ర్యాలీ నిర్వహించాలని భావించారు. ఈ క్రమంలో చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీ నుంచి నిరుద్యోగులు బయలుదేరకముందే పోలీసులు వారిని గేటులోపలికి పంపి తాళం వేశారు. దాంతో నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంపైన, ఆ పార్టీ హైకమాండ్‌పైన మండిపడ్డారు. మమ్మల్ని నమ్మించి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాడని విమర్శలు గుప్పించారు. రాహుల్‌గాంధీ ఒక 420, ఆయనొక చెల్లని పైసా అని, తమను దగా చేశాడని విమర్శలు గుప్పించారు.కోదండరామ్ కూడా మంచోడు అనుకున్నామని, వాళ్ళు తమను వాడుకుని పదవులు పొందారని ఆరోపించారు. బల్మూరి వెంకట్ పెద్ద దొంగ అని, 'పుస్తకాలు పక్కన పెట్టి మాకు సపోర్ట్ చేయండి.. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తాం' అని చెప్పి మోసం చేశాడని విమర్శించారు.

# రాజేంద్రనగర్‌ను హైదరాబాద్‌లో కలపొద్దు





**హైదరాబాద్:** శివారు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లను విభజించి తీసుకొస్తున్న కార్పొరేషన్లను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని మైలార్‌దేవుపల్లి కార్పొరేటర్, బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాటేదాన్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్‌లో డివిజన్లు, జోన్లు, హైదరాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు మజ్లిస్ పార్టీకి అనుకూలంగా ఉండేలా చేస్తోందన్నారు. ఈ విధానాన్ని బీజేపీ తీవ్రంగ వ్యతిరేకిస్తోందన్నారు. మైలార్‌దేవుపల్లి డివిజన్‌ను రెండుగా చీల్చి మజ్లిస్‌కు అనుకూలంగా మార్చారన్నారు. నాలుగు డివిజన్లు కావాల్సిన శంషాబాద్ ప్రాంతాన్ని కేవలం రెండు డివిజన్లు మాత్ర మే చేశారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రాంతాలను కలిపి రాజేంద్రనగర్ జోన్‌గా చేసి, సైబరాబాద్‌లో కలపాల్సింది పోయి హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపడానికి కుట్ర చేస్తున్నారన్నారు. అది మజ్లిస్ పార్టీకి అనుకూలం కోసమే చేస్తున్న కుట్ర అని గుర్తు చేశారు.300 డివిజన్లను ఒకే కార్పొరేషన్‌గా ఉంచాలని, లేని పక్షంలో 100 డివిజన్‌ల చొప్పున మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి మజ్లిస్ పైన అంత ప్రేమ ఉంటే 100 డివిజన్లతో కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వారికి అప్పజెప్పాలన్నారు. అలా కాకుండా రాజేంద్రనగర్ ప్రాంతాన్ని హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. రాజేంద్రనగర్ జోన్లు హైదరాబాద్‌లో కలుపుతున్నా, పోలీస్ డివిజన్లను హైదరాబాద్‌లో కలిపినా నోరు మెదపని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మనకు అవసరమాని ప్రజలను ప్రశ్నించారు.

# చేనేత కార్మికుల సంక్షమాన్ని విస్మరించిన ప్రభుత్వం




**భూదాన్ పోచంపల్లి, జనవరి 10 :** కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షమాన్ని పూర్తిగా విస్మరించిందని మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షడు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో చేనేత రుణమాఫీ, చేనేత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి చేనేత సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం మూడో రోజుకు చేరాయి. దీక్షలో భాగంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ దీక్ష శిబిరాన్ని బూర నఅబశ్రీశ్రీర్సఅబశ్రీశ్రీయ్య గౌడ్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి చేనేత కార్మికులు పెద్ద స్ఫూర్తినిచ్చారన్నారు. చేనేత కార్మికుల సంక్షమం కోసం అంకితభావంతో కృషి చేసిన వ్యక్తి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని, మంత్రి పదవిని, ఆస్తిని, సొంత ఇంటిని త్యాగం చేశారని గుర్తు చేశారు. చేనేత కళాకారులు పారిశ్రా మికవేత్తలుగా ఎదగాలని, కులవృత్తులు కుటీర పరిశ్రమలుగా కావాలన్నారు. కార్మికుల హక్కులు, సంక్షమ పథకాలు, సంక్షమం కోసం యాచించడం కాదు శాసించడం కావాలన్నారు.చేనేత రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ.33 కోట్లు ప్రకటించి నేటికీ అమలు చేయకపోవడం విచారకరమన్నారు. చేనేత రుణమాఫీ, చేనేత భరోసా, త్రిఫ్ట్ స్కీం పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని, 12 సంవత్సరాలు గడిచినా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. సంఘాలకు ఎన్నికలు నిర్వహించి, బలోపేతం చేయాలని ఆయఅబశ్రీశ్రీన డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు చేపట్టాలన్నారు. రుణమాఫీ నిధులు వెంటనే విడుదల చేయకపోతే హైదఅబశ్రీశ్రీరాబాద్ ఇందిరా పార్క్ వద్ద రాజకీయాలకతీతంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. చేనేత వర్గాలకు భరోసాని ఇవ్వాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, ఎన్నికల్లో ప్రభుత్వం మెడలు వంచేలా తగిన బుద్ధి చెప్పాలని ఆయఅబశ్రీశ్రీన పిలుపునిచ్చారు.

# సంక్రాంతి జోష్ నగరంలో ట్రాఫిక్ రష్



**హైదరాబాద్, జనవరి 10:** సంక్రాంతి పండుగ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో భాగ్యనగర పరిసర రహదారులన్నీ ట్రాఫిక్ జామ్‌తో కిటకిటలాడుతున్నాయి. నేడు రెండో శనివారం, రేపు ఆదివారం కావడంతో.. పండుగకు ముందే ప్రయాణికులు ఊర్లకు వెళ్తుండటమే ఈ రద్దీకి ప్రధాన కారణం. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై(చీఎ-65) వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. మరీ ముఖ్యంగా ఓవైపు ఔటర్ రింగ్ రోడ్(ాా==) వద్ద వాహనాలు బారులు తీరగా.. మరోవైపు పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఉదయం నుంచీ వెహికిల్స్ క్యూ కట్టాయి. పెద్ద కాపర్తి నుంచి వెలిమినేడు వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.సాధారణంగా.. పంతంగి టోల్‌ప్లాజా మీదుగా రోజుకు సుమారు 35వేల నుంచి 40వేల వరకూ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే.. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో శుక్రవారం ఒక్కరోజే సుమారు 65 వేల వెహికిల్స్ ఆ మార్గంలో పరుగులు పెట్టాయి. ఇక.. నేడు ఈ రద్దీ మరింత పెరిగిందని అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో వాహనాల రద్దీని నియంత్రించేందుకు టోల్‌ప్లాజా సిబ్బంది సహా పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తక్షణ చర్యలు చేపడుతున్నారు. ఇంత పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ అవ్వడానికి ప్రధాన కారణాలు రోడ్డు ఇరుకుగా ఉండటం, సంక్రాంతి సందర్భంగా వాహనాల రద్దీ భారీగా పెరగడం. అదనంగా.. పెద్ద కాపర్తి దగ్గర జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులూ ట్రాఫిక్‌ను మరింత తీవ్రతరం చేశాయి. అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి రోడ్లు విస్తరించినప్పటికీ, పండుగ సీజన్ రద్దీ ముందు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు.మరోవైపు.. సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే మార్గాల్లోనూ వాహనాల రద్దీ పెరిగింది. హైవే సర్వీస్ రోడ్డుపై గుంతల కారణంగా వాహనదారులు నెమ్మదిగా రాకపోకలు సాగిస్తున్నారు. అటు.. ఇతర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే వాహనాలతో కీసర టోల్‌ప్లాజా కిటకిటలాడుతోంది.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# విజయవాడ ప్రభుత్వాస్పత్రికి రాజ్ కసిరెడ్డి



**విజయవాడ, జనవరి 10:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో (లిక్కర్ స్కామ్) కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే ఆయనను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మద్యం కుంభకోణం కేసులో ఏ1గా ఉన్న రాజ్ కసిరెడ్డి ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అయితే కొద్దిరోజులుగా ఆయన ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. వైద్య చికిత్స నిమిత్తం జైలు అధికారులు ఆయనను విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా విచారణల సమయంలో రాజ్ కసిరెడ్డిని అక్కడికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించిన సంగతి తెలిసిందే.ఇక ఇదే కేసులోని మరో నిందితుడు.. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా వెరికోజ్ వెయిన్స్ సమస్యతో బాధపడుతున్నారు. దీంతో ఆయన్ను చికిత్స కోసం మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులు కూడా విజయవాడ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కోర్టు ఆదేశాల మేరకు వైద్య చికిత్సలు కొనసాగుతున్నాయి. మరోవైపు లిక్కర్ స్కామ్ కేసులో సిట్, ఈడీ మరింత లోతుగా విచారిస్తున్నాయి.

# తిరుమల పవిత్రతపై వైసీపీ కుట్రలు ఎంపీ పుట్టా మహేశ్ ఫైర్



**తూర్పుగోదావరి జిల్లా, జనవరి10:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ పవిత్రతను పాడు చేసే విధంగా వైసీపీ వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. సాక్షి ఛానల్ విలేకరులే మద్యం సీసాలు తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలలో అపవిత్ర కార్యక్రమాలు జరుగుతున్నాయని వారు చెప్పడం సిగ్గుచేటని ఫైర్ అయ్యారు. మద్యం సీసాలు కొనుగోలు చేసిన జియో ట్యాగింగ్‌తో సహా ఆధారాలన్నీ ఉన్నాయని చెప్పుకొచ్చారు.లడ్డూను అపవిత్రం చేశారు.ఇవాళ(శనివారం) తూర్పుగోదావరి జిల్లాలో ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు మహేశ్ కుమార్. వైకుంఠ ఏకాదశిని తిరుమలలో ఎలాంటి చిన్న ప్రమాదం జరగకుండా నిర్వహించారని తెలిపారు. వైసీపీ నాయకులు భగవంతుడు దగ్గర కూడా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో జగన్ ప్రభుత్వం లడ్డూను అపవిత్రం చేసిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం ఏదైనా తప్పు చేస్తే ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతిపక్ష పార్టీల బాధ్యత అని చెప్పుకొచ్చారు. వైసీపీ దేవాలయాలను రాజకీయాల కోసం ఉపయోగించుకోవడం సరైనది కాదని పుట్టా మహేశ్ కుమార్ హితవు పలికారు.

# కిడ్నీ బాధితుల సంక్షమానికి అండగా కేశినేని ఫౌండేషన్ ముందడుగు



**ఎన్టీఆర్ జిల్లా, జనవరి10:** కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సరైన పోషణే అత్యంత కీలకమని టీడీపీ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వ్యాఖ్యానించారు. ఇవాళ(శనివారం) కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరువూరు నియోజకవర్గంలోని కిడ్నీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఏ కొండూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కిడ్నీ బాధితులు, డయాలసిస్ పేషంట్లకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమంలో ఎంపీ శివనాథ్, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, ఆర్డీఓ మాధురి, కూటమి నేతలు పాల్గొన్నారు.కిడ్నీ వ్యాధిగ్రస్థులకు నెల రోజులకు సరిపోయే విధంగా మరమరాలు, నువ్వుల ఉండలు, అటుకులు, జొన్న పిండితో చేసిన పౌష్టికాహార కిట్స్ పంపిణీ చేశారు. కలెక్టర్ లక్ష్మీషా, ఆర్డీఓ మాధురితో కలిసి ఎంపీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడారు. పౌష్టికాహారం అందించడం ద్వారా చికిత్సకు తోడ్పాటుగా ఉండడంతో పాటూ ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెలా పౌష్టికాహారం పంపిణీ చేస్తామని ఎంపీ శివనాథ్ పేర్కొన్నారు.

# ఏపీలో మరొకరికి కేబినెట్ హెూదా



**అల్లూరి సీతారామరాజు జిల్లా :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ ఎస్ బొజ్జిరెడ్డికి కేబినెట్ హెూదా కల్పించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.. కేబినెట్ హెూదాకు అనుగుణంగా జీతభత్యాల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షమ శాఖను ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఏడాది మే నెలలోనే బొజ్జిరెడ్డికి ఎస్టీ కమిషన్ ఛైర్మన్ పదవి దక్కింది. ఆయనది అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం. బొజ్జిరెడ్డి టీచర్‌గా పనిచేశారు.. ఆ తర్వాత బీజేపీలో చేరి యాక్టివ్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు రాష్ట్రంలో చాలా కీలకమైన ఎస్టీ కమిషన్ ఛైర్మన్ పదవి లభించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో గతంలో ముగ్గురు నామినేటెడ్ పదవులు ఉన్నవా రికి కేబినెట్ హెూదా కల్పించిన సంగతి తెలిసిందే. వీరిలో ఏపీ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్, ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌లకు కేబినెట్ హెూదా కల్పించారు. అలాగే వివిధ కార్పొరేషన్లు, బోర్డుల ఛైర్మన్‌ల జీతాలను కూడా నిర్ణయించిన సంగతి తెలిసిందే. 12 కార్పొరేషన్ల ఛైర్మన్‌లను ఏ కేటగిరీలో చేర్చగా.. మరో ఆరు సంస్థల ఛైర్మన్‌లను దీ కేటగిరీలో చేర్చారు. ఏ కేటగిరిలో ఛైర్మన్‌లకు నెలకు రూ.1.25 లక్షలతో పాటుగా అలవెన్సులు కలిపి రూ.2లక్షల77వేల500 వరకు జీతం ఉంటుంది. దీ కేటగిరీ ఛైర్మన్‌లకు నెలకు రూ.60వేల జీతంతో పాటుగా అలవెన్సులు కలిపి రూ.1,93,500 జీతం వరకు చెల్లిస్తారు.బొజ్జిరెడ్డిది అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం మండలం బోలగొండ. ఆయన కొండరెడ్డి అనే గిరిజనుడు. మొదట్లో గిరిజన సంక్షమ శాఖలో ఉపాధ్యాయుడిగా పనిచేశారు.. ఆ తర్వాత ఆర్ఎస్ఎస్‌లో కూడా కీలకంగా పనిచేశారు. 2009లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ తరపున రంపచోడవరం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆయన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కూటమి ప్రభుత్వం, బీజేపీకి కేటాయించాల్సిన నామినేటెడ్ పదవుల జాబితాలో భాగంగా, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ పదవిని బొజ్జిరెడ్డికి కేటాయించింది. ఎస్టీ కమిషన్ సభ్యులుగా.. రంపచోడవరానికి చెందిన గొర్లె సునీత, కురుపాంకు చెందిన కద్రక మల్లేశ్వరరావు, పోలవరానికి చెందిన కాకి లక్ష్మి, అరకు వ్యాలీకి చెందిన సాయిరాం కిల్లో, గుంతకల్లుకు చెందిన పి.వెంకటప్పల్ని నియమించారు. ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సహా సభ్యులు రెండేళ్ల పాటూ పదవిలో ఉంటారు.

# అపరభగీరథుడు చంద్రబాబు అతిపెద్ద దొంగ జగన్



**పెనుకొండ(అనంతపురం):** సీఎం చంద్రబాబు అపరభగీరథుడని బీసీ సంక్షమ శాఖ మంత్రి సవిత అన్నారు. జగన్ అతిపెద్ద దొంగ అని మండిపడ్డారు. పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేసి, వేలకోట్లు దోచుకున్న అతిపెద్ద దొంగ అని విమర్శించారు. రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ఆయన, దయ్యాలు వేదాలు వల్లించినట్లు కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని అన్నారు.తాడేపల్లిలో ఇంటిని నిర్మించుకుని అమరావతే రాజధాని అని అక్కడి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. ఐదేళ్లపాటు రాజధాని లేకుండా పాలించిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. ప్రజాధనాన్ని దోచుకోవడానికి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పేరుతో జగన్ పెద్ద కుట్రకు తెరలేపారని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను కాంట్రాక్టు సంస్థకు అప్పగించారని, రూ.900 కోట్లు ఖర్చుచేశారని అన్నారు. ఎత్తిపోతల పథకం పేరుతో రూ.2,745 కోట్ల ప్రజాధనాన్ని వృథ చేశారని మండిపడ్డారు.అక్రమార్జన కోసం రాయలసీమకు, రాష్ట్ర ప్రజలకు జగన్ తీరని ద్రోహం చేశారని అన్నారు. రాయలసీమపై జగన్‌కు నిజమైన ప్రేమ ఉంటే 18 నెలల నుంచి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఇన్నాళ్లు ఎందుకు గుర్తురాలేదని ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసం తెలంగాణ రాజకీయ పార్టీలు సీఎం చంద్రబాబు పేరును వాడుకుంటున్నాయని, జగన్ తప్పుడు ఆరోపణలతో విషం కక్కుతున్నారని మంత్రి మండిపడ్డారు. రాయలసీమకు తాగు, సాగునీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనని అన్నారు. ఎన్ని బెదిరింపులకు పాల్పడినా అమరావతిని నిర్మించి తీరుతామని అన్నారు

# పందేలకు పోలీసులు నో అయినా పందెంరాయుళ్లు సై



**అమలాపురం:** సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ముసుగులో సంక్రాంతి పర్వదినాల సమయంలో మూడు రోజుల పాటు జూద క్రీడల నిర్వహణకు సర్వం సిద్ధమవుతోంది. కోడి పందేలు నిర్వహించేందుకు పందెపు రాయుళ్లు 'సై' అంటుంటే పోలీసు అధికారులు మాత్రం 'నై' అంటున్నారు. అయినా షరా మామూలుగానే కోడి పందేలు, గుండాటలు, పేకాట పోటీల వంటివి నిర్వహించడానికి బహిరంగంగానే ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 50కు పైగా బరుల్లో జూద క్రీడలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలో ఐ.పోలవరం మండలం మురమళ్లలో వీరేశ్వరస్వామి ఆలయానికి కూతవేటు దూరంలో ఏర్పాటు చేస్తున్న పందెం బరి ఈసారి వీఐపీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. సర్వ హంగులతో ఇక్కడ ఏర్పాట్లు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ప్రత్యేక గ్యాలరీలు, వీఐపీల కోసం భారీ షెడ్లు ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు బిజీబిజీగా ఉన్నారు.అదేవిధంగా కాట్రేనికోన మండలం చెయ్యేరులో భారీ స్థాయిలో పందేలు నిర్వహించనున్నారు. ముమ్మిడివరం మండలం రాజుపాలెంలో ఏటా మాదిరిగానే ఈసారి భారీ స్థాయిలోనే కోడి పందేలు నిర్వహించనున్నారు. ఇక్కడ పందేల ముసుగులో నిర్వహించే గుండాట నిర్వహించేందుకు గాను రూ.5.50 లక్షలు గ్రామాభివృద్ధికి కేటాయించే విధంగా ఒప్పందాలు జరిగాయి. అంతేకాకుండా అల్లవరం, మలికిపురం, సఖినేటిపల్లి, రావులపాలెం, పి. గన్నవరం, రాజోలు, కొత్తపేట, ఐ.పోలవరం, ఆయినవిల్లి, అంబాజీపేట మండలాలతో సహా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రాంతాల్లో పందేల నిర్వహణ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.మరోవైపు జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా ఆదేశాలతో పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవంటూ ఆయా మండలాలకు చెందిన పోలీసు అధికారులు బరులు జరిగే ప్రాంతాల వద్ద ఫ్లెక్సీలు పెట్టి ఫొటోలు దిగే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పందేలు నిర్వహిస్తే ఉక్కుపాదంతో అణచివేస్తామంటూ షరా మామూలుగానే హెచ్చరికలు చేస్తున్నారు. అయితే పోలీసుల ఆదేశాలను నిర్వాహకులు బేఖాతరు చేస్తున్నారు. పందేలతో పాటు గుండాటల నిర్వహణకు భారీ స్థాయిలో వేలం పాటలు నిర్వహిస్తున్నారు. బరుల వద్ద లక్షల్లో గుండాటలు నిర్వహించుకునేందుకు వేలం పాటలు జరుగుతున్నాయి. వీటితో పాటు అనధికారికంగా మద్యం షాపులు కూడా నిర్వహించేలా నిర్వాహకులతో మద్యం వ్యాపారులు ఒప్పందాలు కూడా కుదుర్చుకుంటున్నట్లు సమాచారం. కోడిపందేల నియంత్రణ కోసం అధికారులతో కమిటీలు నిర్వహించి.. జీవ హింస లేకుండా చర్యలు తీసుకోవాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలు కోనసీమ జిల్లాలో ఈసారి కూడా బేఖాతరు చేయనున్నా రు. మొత్తం మీద సంక్రాంతి సంబరాలకు పందేలు, గుండాటలకు ఏర్పాట్లు చేసేస్తున్నారు.

# కూటమిని బలహీనం చేయకండి



**పిఠాపురం :** పిఠాపురం పుణ్యక్షేత్రం సాక్షిగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రత్యర్థులకు మరియు కూటమిలో చిచ్చు పెట్టాలని చూస్తున్న శక్తులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న 'పీఠికాపుర సంక్రాంతి మహెూత్సవాలను' ప్రారంభించిన ఆయన, రాజకీయాల కంటే రాష్ట్ర అభివృద్ధి మరియు శాంతిభద్రతలకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఒక కూటమిని నిర్మించడం ఎంతో కష్టంతో కూడుకున్న పని అని, దానిని విడగొట్టడం చాలా సులువని వ్యాఖ్యానించిన పవన్, తమ మధ్య విభేదాలు సృష్టించాలని చూసే వారి పట్ల ప్రజలు మరియు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు తన మధ్య అపారమైన అవగాహన ఉందని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి అంతా సమష్టి కృషేనని ఆయన ఈ సందర్భంగా నొక్కి చెప్పారు.గత పాలకుల తీరుపై నిప్పులు చెరిగిన పవన్ కళ్యాణ్, వ్యవస్థలకు అతీతంగా వ్యవహరిస్తామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పులివెందులలో సొంత బాబాయిని చంపినా వార్తల్లోకి రానివ్వని వారు, పిఠాపురంలో చిన్న సంఘటన జరిగినా కులాలు, మతాల రంగు పులుముతున్నారని మండిపడ్డారు. "నేను మెత్తగా కనిపిస్తున్నానని అనుకుంటు న్నారు, కానీ నా గట్టిదనం వాళ్లకు తెలియదు" అని వ్యాఖ్యానించిన పవన్, ప్రజల్లో వైషమ్యాలు సృష్టిస్తే పిఠాపురంలోనే ఉండి అరాచక శక్తులను ఏరివేస్తానని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. రాజకీయ విమర్శలను స్వీకరిస్తామని, కానీ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే పోలీసుల ద్వారా కఠిన చర్యలు తప్పవని హితవు పలికారు. ప్రజలు కూడా పనిచేసే నాయకుల వెన్నంటి ఉండాలని, లేకపోతే మళ్లీ నియంతృత్వ పోకడలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పిఠాపురం నియోజకవర్గాన్ని కేవలం తన గెలిపించిన ప్రాంతంగానే కాకుండా, జనసేన పార్టీకి కేంద్ర స్థానంగా పవన్ కళ్యాణ్ ప్రకటించారు. పార్టీ పరిపాలనా కార్యాలయం మంగళగిరిలో ఉన్నప్పటికీ, రాజకీయ ఆశయాలకు పిఠాపురమే దిక్సూచి అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ సభను పిఠాపురంలోనే నిర్వహిస్తామని ప్రకటించి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. అంతేకాకుండా, పిఠాపురం ప్రాంతానికి ఉన్న యుద్ధ కళల చరిత్రను స్మరిస్తూ, తన సొంత ట్రస్ట్ ద్వారా ఇక్కడ మార్షల్ ఆర్ట్స్ మరియు గ్రామీణ కళలను ప్రోత్సహించేలా ఒక 'సమీకృత అకాడమీ'ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.మన సంస్కృతి మూలాలను కాపాడుకోవడమే ఈ సంక్రాంతి మహెూత్సవాల ముఖ్య ఉద్దేశమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రైతుల పండుగ అయిన సంక్రాంతిని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ ప్రభుత్వం పక్షన ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ, గతంలో తనను అడ్డుకోవాలని చూసిన వారు ఇప్పుడు వెనకడుగు వేశారని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షమం మరియు సంస్కృతిని కాపాడుకుంటూనే, అరాచక శక్తులను అడ్డుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# అమరావతిని జగన్ ఎప్పుడూ వ్యతిరేకించలేదు



**అమరావతి, జనవరి10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిపై వైసీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతిని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడూ వ్యతిరేకించలేదని స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మాణాల పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అమరావతిలో అన్యాయం, అవినీతిపై ఎందుకు ప్రశ్నించకూడదు? అని ప్రశ్నించారు. ఇవాళ(శనివారం) తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాలనా వికేంద్రీకరణలో అమరావతిని వైసీపీ ప్రభుత్వం తక్కువ చేయలేదని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో విశాఖపట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తాము చెప్పామని ప్రస్తావించారు.ప్రజాధనం వృథ కావొద్దు.పెద్ద భవనాల పేరుతో ఎందుకు బడ్జెట్ పెంచుతున్నారని ప్రశ్నించారు. ప్రజాధనం వృథ కాకూడదనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. అమరావతిపై అంత డబ్బు ఖర్చు చేయడం అవసరమా అని జగన్ అడిగారని గుర్తుచేశారు. అమరావతిపై జగన్ ప్రశ్నలకు ప్రభుత్వం ఎందుకు సమాధానం చెప్పడం లేదని నిలదీశారు. అమరావతి పేరుతో జగన్‌ను దూషిస్తున్నారని విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్‌పై ఎందుకు సమాధానం చెప్పడం లేదని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలి..సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జగన్ అమరావతిలోనే ఇల్లు కట్టుకుని ఉంటున్నారని చెప్పారు. ఆయన ఎప్పుడూ దాపరికం లేకుండానే బయటకు వెళ్తుంటారని తెలిపారు. చంద్రబాబుకు ప్రతి వారం హైదరాబాద్ వెళ్లాల్సిన పనులు ఏమున్నాయని.. దానికి సమాధానం చెప్పకుండా జగన్ మీద మాట్లాడటం కరెక్టా అని ప్రశ్నించారు. జగన్ ప్రతి వారం అమరావతిలో ఎన్ని రోజులు ఉంటారో అందరికీ తెలుసునని, కొన్ని వ్యక్తిగత పనులు చూసుకోవాలనే ఉద్దేశంతోనే బెంగళూరుకు వెళుతుంటారని చెప్పారు. శ్రీశైలం నుంచి తెలంగాణ.. రోజుకు 9 టీఎంసీలు తీసుకుంటోందని.. 777 అడుగుల నుంచే తెలంగాణ నీళ్లు తోడుకుంటే రాయలసీమ ప్రయోజనాలు ఎలా అని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్‌కు మోటార్లు బిగిస్తే సరిపోతుందని సజ్జల పేర్కొన్నారు.

# వైసీపీ పాలనలో అవినీతికి సాక్ష్యం అదే: మంత్రి సుభాశ్




**అమరావతి, జనవరి 10:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని వైసీపీ పాలనలో భక్తి కేంద్రం నుంచి వ్యాపార కేంద్రంగా మార్చిన ఘనత ఆ పార్టీకే దక్కుతుందని మంత్రి వాసంశెట్టి సుభాశ్ విమర్శలు గుప్పించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. దేవుడంటే భయం- భక్తి లేని వ్యక్తులను టీటీడీ ఛైర్మన్, సభ్యులుగా నియమించి దర్శనాలను కమర్షియల్‌గా మార్చిన దుస్థితి జగన్ హయాంలోనే జరిగిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో వీఐపీ దర్శనాలను గణనీయంగా తగ్గించి సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు.ముక్కోటి ఏకాదశి రోజున లక్షలాది మంది భక్తులు వచ్చినా ఎక్కడా అపశృతి జరగకుండా ప్రశాంతంగా ఉత్తర ద్వార దర్శనం నిర్వహించడం కూటమి ప్రభుత్వ పరిపాలనకు నిదర్శమని మంత్రి వాసంశెట్టి వెల్లడించారు. కల్తీ నెయ్యి వ్యవహారానికి సంబంధించి సిట్ విచారణలో బంగారం, నగదు సీజ్ కావడం వైసీపీ పాలనలో జరిగిన అవినీతికి సాక్ష్యమని అన్నారు. తిరుమలలో ఖాళీ బాటిళ్లు పెట్టించి, సాక్షి విలేకరుల ద్వారా అల్లకల్లోలం సృష్టించేందుకు వైసీపీ కుట్ర పన్నిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.ద్రాక్షారామం, కపిలేశ్వర ఆలయ ఘటనల్లోనూ శాస్త్రయుక్తంగా జరిగిన పునఃప్రతిష్ఠలను రాజకీయంగా వాడుకునే ప్రయత్నం వైసీపీ చేసిందని మంత్రి మండిపడ్డారు. తలనీలాల స్కామ్, పరాకామణి దోపిడి వంటి కోట్ల రూపాయల అవినీతి పనులు జగన్ రెడ్డి హయాంలోనే జరిగాయని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆలయాల్లో ఫీడ్ బ్యాక్ వ్యవస్థ, సీసీ కెమెరాలు, జియో ట్యాగింగ్ వంటి చర్యలతో భక్తుల భద్రత, ఆలయ పవిత్రతను కాపాడుతున్నామని మంత్రి వాసంశెట్టి సుభాశ్ పేర్కొన్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
నేటి తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాక్ విలవిల అందుకే హడావిడి రాజ్యాంగ సవరణలు

**పాకిస్థాన్:** ఇటీవల హడావుడిగా చేపట్టిన రాజ్యాంగ సవరణలు చేపట్టడంపై భారత చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ () జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్ణను అడ్డుకోలేక ఆ దేశం ఎదుర్కొన్న వైఫల్యాలకు ఇది నిదర్శనమని ఎద్దేవా చేశారు. పొరుగు దేశానికి పరిస్థితులు అనుకూలించలేదని చెప్పడానికి ఈ పరిణామాలే నిరూపణ అని ఆయన అన్నారు.శుక్రవారం పుణెలో జరిగిన 'పబ్లిక్ పాలసీ ఫెస్టివల్'లో జనరల్ చౌహాన్ ప్రసంగిస్తూ, భారత్‌లో ప్రతిపాదిత 'జాయింట్ థియేటర్ కమాండ్లు' పురోగతిని వివరించారు. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం 2026 మే 30 వరకు గడువు ఇచ్చిందని అన్నారు. అయితే గడువు కంటే ముందే ఈ వ్యవస్థను అమల్లోకి తీసుకురావడానికి సాయుధ దళాలు కృషి చేస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఈ బాధ్యత తమ ప్రాధాన్యతలలో ఒకటిగా పేర్కొన్న ఆయన, ప్రస్తుతం ఇది తుది దశలో ఉందని చెప్పారు.పాకిస్థాన్ రక్షణ వ్యవస్థలో కీలక మార్పులు!ఆపరేషన్ సింధూర్ ప్రస్తుతం తాత్కాలికంగా ఆగిందని అభివర్ణించిన సీడీఎస్, పాకిస్తాన్ సైనిక నిర్మాణంలో వచ్చిన మార్పులపై కీలక విశ్లేషణ చేశారు. "పాకిస్థాన్?లో హడావుడిగా చేసిన రాజ్యాంగ సవరణలు కొన్ని వాస్తవాలను తెలియజేస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ సమయంలో పాక్?కు ఏమీ



అనుకూలించలేదు. తమ వ్యవస్థలో అనేక లోపాలు ఉన్నాయని వారు గుర్తించారు" అని జనరల్ చౌహాన్ అన్నారు.పాకిస్థాన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 243కు చేసిన సవరణల వల్ల ఆ దేశ రక్షణ సంస్థలో వచ్చిన ప్రధాన మార్పులను ఆయన ఎత్తి చూపారు. పాక్?లోని మూడు దళాల మధ్య సమన్వయం కోసం గతంలో ఉన్న 'ఛైర్మన్, జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ' పదవిని రద్దు చేసి, దాని స్థానంలో 'చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ (సీడీఎఫ్) పదవిని సృష్టించారు. అయితే, ఈ పదవిని కేవలం ఆర్మీ చీఫ్ మాత్రమే సృష్టించగలరని పేర్కొనడం ద్వారా సంయుక్త సైనిక తత్వం అనే ప్రాథమిక సూత్రానికే పాక్ తూట్లు పొడిచిందని ఆయన విమర్శించారు. నేషనల్ స్ట్రాటజీ కమాండ్, ఆర్మీ రాకెట్ ఫోర్సెస్ కమాండ్ ఏర్పాటు ద్వారా పాకిస్థాన్ తన సాయుధ బలగాలను కేంద్రీకరిస్తోంది. దీనివల్ల ఆర్మీ, నౌకాదళం, వాయుసేనలతో కూడిన ఉమ్మడి కార్యకలాపాలు, అణ్వాయుధ వ్యవహారాలన్నీ ఆర్మీ చీఫ్ నియంత్రణలోకి వెళ్తాయి. ఇది పాక్? 'ల్యాండ్-సెంట్రిక్ణ ఆలోచనా విధానాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన విశ్లేషించారు. సర్వసన్నద్ధంగా భారత్‌గతంలో జరిగిన ఉరి సర్జికల్ స్ట్రైక్స్, ధోక్లామ్, గల్వాన్ ఘర్షణలు, బాలకోట్ ఎయిర్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్?ల నుంచి భారత సైన్యం అనేక పాఠాలు నేర్చుకుందని జనరల్ చౌహాన్ తెలిపారు. ఇప్పటివరకు ఆయా పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త కమాండ్ ఏర్పాట్లు చేస్తూ వచ్చిన భారత సాయుధ దళాలు, ఇకపై ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి వీలుగా ఒక 'వ్యవస్థ'ను రూపొందిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# కరూర్ ఘటనపై దర్యాప్తులో మరో కీలక పరిణామం

**కరూర్ :** కరూర్ తొక్కిసలాట కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్‌కి సీబీఐ మూడు రోజుల క్రితం సమన్లు జారీచేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసు దర్యాప్తులో భాగంగా విజయ్ ఎన్నికల ప్రచారానికి ఉపయోగించిన బస్సును కూడా సీబీఐ అధికారులు సీజ్ చేశారు. కరూర్ సభ జరిగిన రోజు వాహనం ప్రయాణ వివరాలు, అనుమతులు వంటి అంశాలను నిర్ధారించుకునేందుకు వాహనాన్ని స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. బస్సు డ్రైవర్‌ను కూడా ప్రశ్నించి వివరాలు సేకరిస్తున్నారు.కాగా గత ఏడాది సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్ పట్టణంలో విజయ్ ప్రచార ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 110 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఇక మూడు రోజుల క్రితం విజయ్‌కి సీబీఐ నోటీసులు పంపింది. ఈ నెల 12న తమ ముందు విచారణకు హాజరు కావాలని నోటీసులలో ఆదేశించింది. దేశ రాజధాని ఢిల్లీలోని సీబీఐ హెడ్ క్వార్టర్స్‌లో విజయ్‌ని విచారించనున్నట్లు తెలిపింది.అదేవిధంగా సీబీఐ దర్యాప్తును పర్యవేక్షంచేందుకు సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యుల కమిటీని కూడా నియమించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అజయ్ రస్తోగి నేతృత్వంలో ఈ కమిటీని వేసింది. ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు జరిగేలా చూడాలని టీవీకే పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. సుప్రీంకోర్టు సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడంతోపాటు, ముగ్గురు సభ్యుల కమిటీని నియమించింది.



# ఈడీ మమత- సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేసిన టీఎంసీ సర్కార్

**పశ్చిమ బంగాల్:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), టీఎంసీ ప్రభుత్వం మధ్య వివాదం శనివారం సుప్రీంకోర్టుకు చేరింది. ఐప్యాక్ కార్యాలయాలు, డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసాలపై ఈడీ దాడుల వ్యవహారం ఇప్పుడు న్యాయపోరాటానికి దారితీసింది. ఈ అంశంపై తమ వాదనలు వినకుండా ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయవద్దని కోరుతూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో కావియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసులో ఈడీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చుననే ఊహాగానాల మధ్య మమతా సర్కారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.కోట్ల రూపాయల బొగ్గు కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో భాగంగా గురువారం కోల్‌కతాలోని ఐప్యాక్ కార్యాలయం, ప్రతీక్ జైన్ ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ దాడుల సమయంలో బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్వయంగా అక్కడికి చేరుకోవడం



తీవ్ర కలకలం రేపింది. సీఎం మమతా బెనర్జీ దాడులు జరుగుతున్న చోటుకు చేరుకుని, తమ ఆధీనంలో ఉన్న కీలకమైన భౌతిక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను బలవంతంగా తీసుకెళ్లారని ఈడీ ఆరోపించింది. పోలీసుల సాయంతో ఆమె దర్యాప్తు కు ఆటంకం కలిగించారని, సాక్ష్యాలను మాయం చేశారని పేర్కొంటూ ఈడీ శుక్రవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. ఈ ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని కోరింది.ఈ ఆరోప ణలను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా ఖండించారు. తాను అక్కడికి వెళ్లడాన్ని ఆమె సమర్థించుకున్నారు. ఈడీ అధికారులు దర్యాప్తు పేరుతో ఓటర్ల రహస్య సమాచారాన్ని, బూత్ లెవల్ ఏజెంట్ల వివరాలు, సామాన్య ప్రజల విన్నపాలను తీసుకెళ్లే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఉదయం 6 గంటలకే అధికారులు కార్యాలయంలోకి ప్రవేశించారని, తాను కొన్ని గంటల తర్వాత అక్కడికి వెళ్లానని చెప్పారు.

# ఇరాన్‌లో ఇంటర్నెట్, ఫోన్ కనెక్షన్లు కట్ 200 మందికి పైగా మృతి

**ఇరాన్ :** ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనలు రోజు రోజుకూ తీవ్ర రూపం దాల్చుతున్నాయి. అవినీతి, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో ఇరాన్ ప్రభుత్వంపై ప్రజలు ప్రారంభించిన శాంతియుత నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 200 మందికి పైగా మృతి చెందినట్టు ఇరాన్‌కు చెందిన ఓ డాక్టర్.. టైమ్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు (×తీుఅ జూతీశీవ౯ం 2026).ఒక్క టెహ్రాన్ నగరంలోనే 200 మంది చనిపోయారని, దేశ వ్యాప్తంగా సంభవించిన మరణాలు చాలా ఎక్కువగా ఉండొచ్చని ఆ డాక్టర్ పేర్కొన్నారు. ఉత్తర టెహ్రాన్‌లోని ఓ పోలీస్ స్టేషన్ వెలుపల నిరసనకారులపై భద్రతా దళాలు మెషిన్‌గన్‌లతో కాల్పులు జరిపాయని, ఆ కాల్పుల్లో 38 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇరాన్ వ్యాప్తంగా ఇంటర్నెట్, ఫోన్ కనెక్షన్లను పూర్తిగా నిలిపేశారని, అందువల్ల పూర్తి సమాచారం బయటకు రావడం లేదని ఆ డాక్టర్ అభిప్రాయపడ్డారు .కాగా, ఆందోళనలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కారణమంటూ ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు (×తీుఅ ఱత్వతీఅవ్ ఎశ్రీఖఎిఎశీబ్). అమెరికా అధ్యక్షుడిని సంతోషపరచడానికి ఇరాన్ ప్రజలు సొంత దేశాన్ని నాశనం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ట్రంప్ చేతులు ఇరాన్ రక్తంతో తడిచాయని విమర్శించారు. కాగా, ప్రవాసంలో తలదాచుకుంటున్న ఇరాన్ యువరాజు రెజా పహ్లావి డొనాల్డ్ ట్రంప్‌నకు ఓ విజ్ఞప్తి చేశారు. ఇరాన్ ఆందోళనల విషయంలో అమెరికా జోక్యం చేసుకుని ప్రభుత్వం చేస్తున్న దాడులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.



# చరిత్రపై దాడులకు ప్రతీకారం తీర్చుకోవాలి అజిత్ డోభాల్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** దేశ చరిత్రలో గతంలో ఎన్నో దాడులు, అణిచివేతలు జరిగాయని, వాటికి ప్రతీకారం తీర్చుకోవాలని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ (ూాయఱ ఐశీఖుశ్రీ) అన్నారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని, ప్రతీకారం మంచిదే అయినా దానిని ప్రేరణ శక్తిగా మలుచుకోవాలని సూచించారు. ఇందు కోసం దేశ సైనిక, ఆర్థిక పాటవం, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవాలని అన్నారు. మన పూర్వీకులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని, ఎన్నో పరీక్షలు, కష్టనష్టాలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, ధీరత్వం పుణికిపుచ్చుకోవాలన్నారు. ఢిల్లీలో శనివారంనాడు జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ణ కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అజిత్ డోభాల్ మాట్లాడారు.'మీరు అదృష్టవంతులు, ఇండిపెండెంట్ ఇండియాలో మీరు పుట్టారు. భారతదేశం వలసవాదుల గుప్పిట్లో ఉన్నప్పుడు నేను పుట్టాను' అని 81 ఏళ్ల డోభాల్ అన్నారు. దేశవ్యాప్తంగా 3,000 మంది యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భగత్‌సింగ్‌ను ఉరి తీశారని, సుభాష్ చంద్రబోస్ తన జీవితాంతం కష్టపడ్డారని, స్వాతంత్ర్య సముపార్జన కోసం మహాత్మాగాంధీ సత్యాగ్రహం చేశారని డోభాల్ అన్నారు. ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని



దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణమని అన్నారు. 'మీరు శక్తిమంతులైతేనే స్వేచ్ఛగా మనగలుగుతారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఎంత శక్తి ఉన్నా, ఆయుధ సంపత్తి ఉన్నా వృథ. అలాంటి గొప్ప నాయకులు మనకు ఉండటం మనం చేసుకున్న అదృష్టం' అని డోభాల్ అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును నేరుగా ప్రస్తావించకుండా.. ఆయన పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ మన అందరికీ స్ఫూర్తి అని డోభాల్ అన్నారు. నాయకత్వం గొప్పతనాన్ని వివరిస్తూ నెపోలియన్ అన్న మాటలను ఆయన గుర్తుచేశారు. ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు కూడా తాను భయపడనని, కానీ ఒక సింహం నాయకత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతానని నెపోలియన్ చెప్పేవారని అన్నారు. మనది ప్రగతిశీల సమాజమని, మనం ఇతరుల నాగరికత, ఆలయాలపై దాడులు చేయమని అన్నారు. భారతదేశంపై గతంలో జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఈ దాడుల్లో లెక్కకుమించి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది ఆలయాలు ధ్వంసమయ్యా యని, గ్రామాలను దోచుకున్నారనీ, మన నాగరికతను అణిచివేశారని అన్నారు. చరిత్ర మనకు సవాళ్లు విసురుతోం దన్నారు. అయితే ఇందుకు తగిన ఫైర్ ఇవాల్టి యువతలో ఉందన్నారు. ప్రతీకారం అనేది మంచి పదం కానప్పటికీ, అది శక్తిమంతమైనదని అన్నారు. దేశం కోసం మనం ప్రతీకారం తీర్చుకోవాలి, అందుకోసం విలువలతో కూడిన భారతదేశాన్ని పునర్నిర్మించుకోవాలని దిశానిర్దేశం చేశారు

# చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకుని శక్తిమంతమైన భారత్‌ను నిర్మించాలి

**దిల్లీ :** భారతదేశ స్వాతంత్ర్యం ఎన్నో త్యాగాల ఫలితమని, వాటి వెనుక ఉన్న బాధ, అవమానం, జరిగిన నష్టాలను యువత ఎప్పటికీ మరిచిపోవద్దని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ సూచించారు. దిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన వికసిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, భారత స్వాతంత్ర్యం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకొని శక్తిమంతమైన భారత్‌ను నిర్మించాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు.తీవ్రమైన అవమానాలను ఎదుర్కొన్న తర్వాతనే!భారత స్వాతంత్ర్యం ఒక్కరోజులో సాధించిన విజయం కాదని అజిత్ డోభాల్ స్పష్టం చేశారు. తరతరాల భారతీయులు అపారమైన కష్టాలు అనుభవించారని, అవమానాలు భరించారని చెప్పారు. "ఈరోజు మనం చూస్తున్న స్వతంత్ర భారతదేశం ఎప్పుడూ ఇలాగే లేదు. మన ముందు తరాలు దీనికోసం గొప్ప త్యాగాలు చేశారు. వారు తీవ్రమైన అవమానాలను ఎదుర్కొన్నారు" అని అజిత్ డోభాల్ చెప్పారు."ఎన్నో సందర్భాల్లో అశక్తతతో చూస్తూ ఉండిపోయారు. ఎంతోమంది ఉరిశిక్షలు ఎదుర్కొన్నారు. మన గ్రామాలు కాలిపోయాయి. మన నాగరికత నాశనం అయింది. మన ఆలయాలు దోచుకున్నారు. అయినా మనం మౌనంగా నిలబడ్డాం" అని వ్యాఖ్యానించారు. ఈ చరిత్రే నేటి యువత ముందున్న అసలైన సవాల్ అని ఆయన అన్నారు. ప్రతి యువకుడి మనసులో ఆవేశం, తపన ఉండాలని చెప్పారు.ప్రతీకారం అనే పదం సరైనది కాకపోవచ్చని అంగీకరిస్తూనే, చరిత్ర నుంచి వచ్చే ప్రతీకార భావన ఒక శక్తివంతమైన ప్రేరణగా మారాలని ఆయన పేర్కొన్నారు. "మన చరిత్రకు ప్రతీకారం తీర్చుకోవాలి. అది హింస ద్వారా కాదు. మన దేశాన్ని తిరిగి నిలబెట్టడం ద్వారా. మన హక్కులు, మన ఆలోచనలు, మన నమ్మకాలు ఆధారంగా ఒక గొప్ప భారతదేశాన్ని నిర్మించడం ద్వారా ఆ ప్రతీకారం సాధించాలి" అని ఆయన పిలుపునిచ్చారు.



# పుతిన్‌ను కూడా అమెరికా అరెస్ట్ చేస్తుందా

**అమెరికా:**వెనెజువెలా దేశాధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం ఆకస్మికంగా బంధించిన ఘటన అంతర్జాతీయంగా పెద్ద చర్చకు దారి తీసింది. ఆ పరిణామం తర్వాత, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై కూడా అమెరికా ఇలాంటి సైనిక చర్య చేపడుతుందా అనే ప్రశ్నలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించు కున్నాయి.ఎన్నో ఏళ్లుగా పుతిన్‌తో మంచి పరిచయం!ఇటీవల డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన మీడియా సమావేశంలో యూఎస్ మీడియా ప్రతినిధులు కీలక ప్రశ్నలు సంధించారు. మదురో మాదిరిగానే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను కూడా భవిష్యత్తులో బంధించేందుకు అమెరికా సైనిక చర్యలకు దిగుతుందా? అని ప్రశ్నించారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ, ఎన్నో ఏళ్లుగా తనకు పుతిన్‌తో మంచి పరిచయం, స్నేహ సంబంధాలు ఉన్నాయని తెలిపారు.ఎనిమిది యుద్ధాలను ఆపేశా అయితే ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న యుద్ధం విషయంలో పుతిన్ వైఖరిపై ట్రంప్? తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ యుద్ధం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా సైనికులు పెద్ద సంఖ్యలో మరణిస్తున్నారు. ఈ పరిస్థితి నన్ను తీవ్రంగా కలిచివేస్తోంది" అని ట్రంప్ ఆవేదన వ్యక్తం చేశారు. తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది యుద్ధాలను ఆపినట్లు ట్రంప్ మరోసారి గుర్తు చేశారు.ఆ




ప్రయత్నాలు కొనసాగిస్తూనే!అయితే రష్యా ఉక్రెయిన్ యుద్ధం విషయంలో మాత్రం ఇప్పటివరకు విజయం సాధించలేకపోతున్నానని చెప్పారు. "ఈ యుద్ధాన్ని ఆపడం చాలా క్లిష్టంగా మారింది. అయినప్పటికీ దీన్ని ముగించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పుతిన్‌పై సైనిక చర్యలు చేపడతారా అనే ప్రశ్నకు ట్రంప్ స్పష్టమైన సమాధానం ఇచ్చారు.పుతిన్‌ను బంధించేందుకు లేదా రష్యాపై సైనిక చర్యలకు దిగే ఆలోచన తనకు లేదని తేల్చి చెప్పారు. అయితే ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు దిశగా రష్యాపై రాజకీయ, దౌత్యపరమైన ఒత్తిడి మాత్రం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బంధించడాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సమర్థించిన విషయం తెలిసిందే.పుతిన్?ను ఉద్దేశించి జెలెన్‌స్కీ ఇలా!ఈ ఘటనపై స్పందించిన జెలెన్‌స్కీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ అరెస్టు అంశాన్ని ప్రస్తావించారు. "నియంతలను ఇలాగే ఎదుర్కోవడం సాధ్యమైతే, అలాంటి వారి విషయంలో ఏం చేయాలో అమెరికాకు బ వ్యాఖ్యానిం చారు. జెలెన్‌స్కీ వ్యాఖ్యలు పుతిన్‌ను ఉద్దేశించి చేసినవేనని అంతర్జాతీయ రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఉక్రెయిన్‌పై దాడుల పరంపరను కొనసాగిస్తున్న పుతిన్‌ను కూడా ట్రంప్ ఇదే తరహాలో హ్యాండిల్ చేయాలని ఆయన సూచించినట్లుగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజా వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఉక్రెయిన్ యుద్ధంపై తీవ్ర అసంతృప్తిఒకవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో స్నేహం ఉందని చెబుతూనే, మరోవైపు ఉక్రెయిన్ యుద్ధంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేయడం గమనార్హం. అలాగే సైనిక తీసుకురావాలని ట్రంప్ భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది. వెనెజువెలా అధ్యక్షుడు మదురో అరెస్టు ప్రపంచ రాజకీయాల్లో కొత్త చర్చలకు తెరలేపగా, పుతిన్‌పై కూడా ఇలాంటి చర్యలు ఉంటాయా అనే ప్రశ్నలకు ట్రంప్ ఇప్పుడు ఇచ్చిన సమాధానం స్పష్టతనిచ్చినట్లైంది. ఉక్రెయిన్‌త- రష్యా యుద్ధం ముగింపే తన లక్ష్యమని, అయితే దానికోసం సైనిక మార్గాన్ని ఎంచుకోనని ట్రంప్ మరోసారి క్లారిటీ ఇచ్చారు.

# జారండ్ కార్మికులు నైజర్‌లో కిడ్నాప్

**రాంచీ:** జారండ్‌కు చెందిన ఐదుగురు కార్మికులు పశ్చిమ ఆఫ్రికా దేశమైన నైజర్‌లోని ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నారు. ఆ దేశంలో వారు కిడ్నాప్ అయ్యారు. అయితే 8 నెలల తర్వాత సురక్ష తంగా భారత్‌కు చేరుకున్నారు. జారండ్‌లోని గిరిదిహ్ జిల్లాలోని బాగోదర్‌కు చెందిన ఫల్జిత్ మహతో, రాజు కుమార్, చంద్రిక మహతో, సంజయ్ మహతో, ఉత్తమ్ మహతో గత ఏడాది ఆఫ్రికా దేశమైన నైజర్ వెళ్లారు. ట్రాన్స్‌మిషన్ లైన్లు వేసే ఒక ప్రైవేట్ కంపెనీలో వారు పని చేస్తున్నారు.కాగా, 2025 ఏప్రిల్ 27న జార?ండ్‌కు చెందిన ఈ ఐదుగురు కార్మికులు నైజర్‌లో కిడ్నాప్ అయ్యారు. ఈ సమాచారం తెలుసుకున్న వారి కుటుంబాలు ప్రభుత్వ సహాయాన్ని కోరాయి. సీఎం హేమంత్ సోరెన్ ఆదేశాల మేరకు రాష్ట్ర వలస కార్మికుల నియంత్రణ అధికారులు నైజర్‌లోని ప్రైవేట్ కంపెనీని సంప్రదించారు. నైజర్‌లోని భారత రాయబార కార్యాలయం, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయంతో కిడ్నాపర్ల చెర నుంచి వారిని విడిపించారు.మరోవైపు సుమారు 8 నెలల తర్వాత నైజర్‌లో కిడ్నాపైన జారండ్ కార్మికులు జనవరి 9న విమానంలో ముంబై చేరుకున్నారు. ఆరోగ్య పరీక్షలు, అవసరమైన ప్రభుత్వ, చట్టపరమైన లాంఛనాల తర్వాత జనవరి 14న జారండ్‌లోని చేరుకుంటారని ఆ రాష్ట్ర వలస కార్మికుల నియంత్రణ అధికారి తెలిపారు.



TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం


# పాశర్లపూడి నుంచి నేటిదాకా..!

గోదావరి పరవళ్లు, పచ్చటి ప్రకృతి అందాలతో అలరారే కోనసీమలో చమురు, సహజవాయు నిక్షేపాల అన్వేషణకు కొన్ని దశాబ్దాల క్రితం ఓఎన్‌జిసి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆ ప్రాంత ప్రజలు నిప్పుల కొలిమిని గుండెలపై మోస్తున్నారు. పొలాల్లో, ఇళ్లమధ్య, కాళ్ల కింద ఆయిల్, గ్యాస్ పైపులైన్లతో భయం భయంగా బతుకీడుస్తున్నారు. ముప్పై ఏళ్ల క్రితం 1995 జనవరిలో ఎగసిన పాసర్లపూడి బ్లోఅవుట్‌ను అదుపు చేయడానికి 65 రోజులు పట్టింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ బ్లోఅవుట్. ఆరు వేల కుటుంబాలు సహాయ శిబిరాలలో తలదాచుకోవాల్సి వచ్చింది. పంట నష్టం, పర్యావరణ నష్టం అపారం. అంతకుముందు 1993లో కొమరాడలో 28 రోజులు, 1997లో దేవరపల్లిలో రెండు రోజులు, 2020లో ఉప్పూడిలో మూడు రోజులు బ్లోఅవుట్‌లు కొనసాగాయి. ఉప్పూడి విస్ఫోటనానికి కోల్‌కతాకు చెందిన పిఎఫ్‌హెచ్ అనే ప్రైవేటు సంస్థ డ్రిల్లింగ్ కారణమని తేల్చారు. 2014 జూన్ 27న మామిడికుదురు మండలం నగరంలో గెయిల్‌కు చెందిన మెయిన్ పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకై 22 మంది చనిపోయారు. కాలం చెల్లిన పైప్‌లైన్లు, పరికరాలు, నిర్వహణాలోపం, ప్రైవేటు దోపిడీ వలన తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి పడటం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టడం ఉత్తమం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ఓఎన్‌జిసి, ఇత్యాది వ్యవస్థలు ఆ పని చేసి ప్రజలకు ప్రమాదాల భయాల నుంచి విముక్తి కల్పించాలి. 1995లో చెలరేగిన పాశర్లపూడి బ్లో అవుట్ మరిచిపోలేని చేదు జ్ఞాపకంగా నిలిచి పోయింది. దాని గురించి ఇప్పుడు ప్రస్తావనకు వచ్చినా కోనసీమ వాసులు ఉలిక్కిపడుతుంటారు. ఈ ఘటన జరిగి 26ఏళ్లు పూర్తయ్యాయి. ఈ తరానికి ఆనాటి ఘటన తెలియకపోవచ్చు. సాంకేతికత పెద్దగా అందుబాటులో లేని ఆ సమయంలో దానిని ఆర్పేందుకు నానా యాతన పడ్డారు. ఇప్పుడు మరో మ్లో ఔట్ కడా ఆర్పడానికి వారమైనా చల్లారలేదు. అది1995 సంవత్సరం.. జనవరి నెల.. 8 తారీఖు. ఆకుపచ్చటి దుప్పటి పరుచుకున్నట్లు కనిపించే తూర్పుగోదావరి జిల్లా కోనసీమలోని మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామం అది. ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి ఎవరి పనుల్లో వారు



నిమగ్నమై ఉన్నారు. అంతే ఒక్కసారిగా సంభవించిన భారీ శబ్దంతో అందరూ ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దం ఏంటా అనే తేరుకునేలోగానే ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఓ మంట పైకెగసింది. వెంటనే సైరన్ మోగడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోయారు. చమురు అన్వేషణలో భాగంగా పాశర్లపూడి 19సెక్టార్ వద్ద ఓఎన్‌జీసీ సంస్థ జరుపుతున్న డ్రిల్లింగ్ పనుల్లో జరిగిన పొరపాటు వల్ల గ్యాస్ బయటికి లీకై మంటలు అంటుకున్నాయి. అంత మంట తాకిడికి సమీపంలోని కొబ్బరిచెట్లన్నీ క్షణాల్లోనే మాడి మసైపోయాయి. అప్పటివరకు చిన్న గ్యాస్ లీకులే చూసిన కోనసీమ ప్రజలు ఈ భయానక దృశ్యాన్ని చూసి అల్లాడిపోయారు. బ్లో అవుట్ నుంచి వచ్చే వేడి వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెట్లన్నీ క్రమంగా చనిపోయి మోడులుగా మిగిలాయి. రాత్రివేళల్లో కొన్ని కిలోమీటర్ల వరకు పరిధి వరకు ఈ మంట కనిపించేది. ఈ బ్లో అవుట్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్లో అవుట్‌గా రికార్డులకెక్కింది. ఆనాడు దేశంలోనే ఎందరో నిపుణులు బ్లో అవుట్‌ను ఆర్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఎన్నో ప్రయత్నాల తర్వాత విదేశాలకు చెందిన కొందరు నిపుణులు సహకారంతో 65 రోజుల తర్వాత బ్లో అవుట్‌ను ఆర్పగలిగారు. జనవరి 8న సంభవించిన ఈ బ్లో అవుట్ మార్చి 15న అదుపులోకి రావడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు గోదావరి జిల్లా వాసులతో పాటు ఇతర జిల్లాలు, వేరే రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తండోపతండాలు తరలివచ్చేశారు. దీంతో రెండు నెలల పాటు పాశర్లపూడి పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతూనే ఉంది. తాజాగా కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇసుమండలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బావిలో సోమవారం సంభవించిన బ్లోఅవుట్ కోనసీమ వాసులతోపాటు యావత్ రాష్ట్రాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రాణనష్టం లేకపోవడం పెద్ద ఊరట అయినా ఆర్పడం మా÷-తరం సవాల్‌గా మారింది. బ్లోఅవుట్ ఉధృతి తగ్గినప్పటికీ మూడు రోజులైనా కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. మంటలను అరికట్టేందుకు చర్యలు చేపట్టిన ఓఎన్‌జిసి అధికారులు, పూర్తిగా అదుపుకావడానికి మరికొన్ని రోజులు పడుతుందని చెబుతున్నారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చినా ఇది మాత్రం అందకుండా పోతోంది. గ్యాస్, క్రూడ్ ఆయిల్ 30 మీటర్ల ఎత్తుకు ఉబికొచ్చి భారీ పేలుడు సంభవించి మంటలు వ్యాపించాయి. ప్రస్తుతం 10-15 మీటర్ల ఎత్తు వరకు మంటలు ఎగసిపడుతున్నాయి. అందువల్ల పూర్తిగా పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కోనసీమ వాసుల కంటిపై నిద్ర ఉండదు. బ్లోఅవుట్ భయానికి మూడు గ్రామాల ప్రజలు బతుకుజీవుడా అని సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. విస్ఫోటనం ధాటికి వందలాది కొబ్బరి చెట్లు, వరి నారుమళ్లు, ఇతర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బాధితులకు సముచిత స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలి. ఓఎన్‌జిసి 2,600 మీటర్ల లోతు వరకు ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను వెలికి తీస్తుంది. తాజాగా ప్రమాదం జరిగిన మోరీ బావి-5ను ఓఎన్‌జిసి 1993లో డ్రిల్లింగ్ చేసింది. ఈ బావిలో పీడనం అధికంగా ఉండటం వలన మరింత లోతుకు తవ్వకాలు ప్రమాదకరమని భావించి నిలిపేసింది. తిరిగి 2024లో ప్రెజర్ తక్కువుందని చెప్పి గుజరాత్‌కు చెందిన డీప్ అనే ప్రైవేటు సంస్థకు డ్రిల్లింగ్ నిమిత్తం ఓఎన్‌జిసి కాంట్రాక్టుకు ఇచ్చింది. విస్ఫోటనం జరిగిన రోజున 2,600 మీటర్ల లోతులో ఒక లేయర్‌లో ఎక్స్‌ప్లరేషన్‌కు ప్రయత్నించారు. ప్రజల మాన ప్రాణాలు కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సైతం ప్రమాదానికి అసలు కారణాలపై ఇప్పటి వరకు తెలుసుకోలేక పోయారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిగితేనే నిజాలు బయట పడతాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా నివారించడానికి ఆస్కారం ఉంటుంది.

# సంక్రాంతి అంటే కోడిపందాలదే జోరు



## జోరుగా ఏర్పాట్లు చేస్తున్న పందెం రాయుళ్లు

## అడ్డుకుఇన తీరుతామంటున్న పోలీసులు

**అమలాపురం,జనవరి10:** సంక్రాంతి అనగానే కోనసీమలో సందడి మామూలుగా ఉండదు. కోడిపందాలకు పెట్టింది పేరు. ఎన్ని ఆంక్షలు ఉన్నా ఏటా ఇవి సాగుతూనే ఉంటాయి. పందేలు నిర్వహిస్తే ఉక్కుపాదంతో అణచివేస్తామంటూ షరా మామూలుగానే హెచ్చరికలు చేస్తున్నారు. అయితే పోలీసుల ఆదేశాలను నిర్వాహకులు బేఖాతరు చేస్తున్నారు. పందేలతో పాటు గుండాటల నిర్వహణకు భారీ స్థాయిలో వేలం పాటలు నిర్వహిస్తున్నారు. బరుల వద్ద లక్షల్లో గుండాటలు నిర్వహించుకునేందుకు వేలం పాటలు జరుగుతున్నాయి. వీటితో పాటు అనధికారికంగా మద్యం షాపులు కూడా నిర్వహించేలా నిర్వాహకులతో మద్యం వ్యాపారులు ఒప్పందాలు కూడా కుదుర్చుకుంటున్నట్టు సమాచారం. కోడిపందేల నియంత్రణ కోసం అధికారులతో కమిటీలు నిర్వహించి.. జీవ హింస లేకుండా చర్యలు తీసుకోవాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలు కోనసీమ జిల్లాలో ఈసారి కూడా బేఖాతరు చేయనున్నా రు. మొత్తం మీద సంక్రాంతి సంబరాలకు పందేలు, గుండాటలకు ఏర్పాట్లు చేసేస్తున్నారు. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ముసుగులో సంక్రాంతి పర్వదినాల సమయంలో మూడు రోజుల పాటు జూద క్రీడల నిర్వహణకు సర్వం సిద్ధమవుతోంది. కోడి పందేలు నిర్వహించేందుకు పందెపు రాయుళ్లు 'సై' అంటుంటే పోలీసు అధికారులు మాత్రం 'అడ్డుకుంటామని అంటున్నారు. అయినా షరా మామూలుగానే కోడి పందేలు, గుండాటలు, పేకాట పోటీల వంటివి నిర్వహించడానికి బహిరంగంగానే ఏర్పాట్లు జరుగుతున్నా యి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 50కు పైగా బరుల్లో జూద క్రీడలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలో ఐ.పోలవరం మండలం మురమళ్లలో వీరేశ్వరస్వామి ఆలయానికి కూతవేటు దూరంలో ఏర్పాటు చేస్తున్న పందెం బరి ఈసారి వీఐపీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. సర్వ హంగులతో ఇక్కడ ఏర్పాట్లు సిద్ధమవు తున్నాయి. ఇప్పటికే ప్రత్యేక గ్యాలరీలు, వీఐపీల కోసం భారీ షెడ్లు ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు బిజీబిజీగా ఉన్నారు.అదేవిధంగా కాట్రేనికోన మండలం చెయ్యేరులో భారీ స్థాయిలో పందేలు నిర్వహించనున్నారు. ముమ్మిడివరం మండలం రాజుపాలెంలో ఏటా మాదిరిగానే ఈసారి భారీ స్థాయిలోనే కోడి పందేలు నిర్వహించనున్నారు. ఇక్కడ పందేల ముసుగులో నిర్వహించే గుండాట నిర్వహించేందుకు గాను రూ.5.50 లక్షలు గ్రామాభివృద్ధికి కేటాయించే విధంగా ఒప్పందాలు జరిగాయి. అంతేకాకుండా అల్లవరం, మలికిపురం, సఖినేటిపల్లి, రావులపాలెం, పి. గన్నవరం, రాజోలు, కొత్తపేట, ఐ.పోలవరం, ఆయినవిల్లి, అంబాజీపేట మండలాలతో సహా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రాంతాల్లో పందేల నిర్వహణ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా ఆదేశాలతో పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవంటూ ఆయా మండలాలకు చెందిన పోలీసు అధికారులు బరులు జరిగే ప్రాంతాల వద్ద ప్లెక్సీలు పెట్టి ఫొటోలు దిగే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

# గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం తప్పదు

**● మరోమారు ట్రంప్ హెచ్చరిక**

**వాషింగ్టన్,జనవరి10:** అక్కడి ప్రజలకు నచ్చినా నచ్చకపోయినా.. గ్రీన్‌లాండ్‌ను ఎట్టిపరిస్థితుల్లో స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా ఏ మాత్రం వెనకడుగు వేసినా ఆ ప్రాంతాన్ని రష్యా లేదా చైనా స్వాధీనం చేసుకుంటాయని ఆరోపించారు. రష్యా, చైనా అమెరికాకు పొరుగుదేశాల్లాగా ఉండటం తనకేమాత్రం ఇష్టం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. చర్చల ద్వారా గ్రీన్‌లాండ్‌ను పొందాలని అనుకున్నాం. కానీ అది సాధ్యం కాలేదు. కాబట్టే కఠిన మార్గాలను అనుసరించాల్సి వస్తోంది. గ్రీన్‌లాండ్ చుట్టూ ఉన్న జలాల్లో ఇప్పటికే చైనా, రష్యా తమ నౌకలను మోహరించి ఉన్నాయి. అమెరికా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోకపోతే ఆ పనిని చైనా, రష్యాలు చేస్తాయి. అందువల్లే గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి కఠిన మార్గాలను ఎంచుకోవడానికైనా మేం సిద్ధంగా ఉన్నాం. అమెరికాకు గ్రీన్‌లాండ్ వ్యూహాత్మకంగా, రక్షణపరంగా కీలకమైంది. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణ అవసరం. దీనిపై మరింత లోతుగా చర్చలు జరపడానికి గ్రీన్‌లాండ్, డెన్మార్క్ నేతలతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భేటీ అవుతారు' అని ట్రంప్ వైట్‌హౌస్‌లో మీడియా ముందు వ్యాఖ్యానించారు.



# నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం



## ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో మార్పులు

## రెండ్రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం

**అమరావతి,జనవరి10:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రస్తుతం బలపడుతూ కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం ప్రభావం వల్ల ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పుకొచ్చారు. వాతావరణ పరిస్థితుల్లో ఏర్పడిన మార్పులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. వాయుగుండం వల్ల ఏపీలో రెండ్రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం ప్రస్తుతం దక్షిణ భారత తీరం వైపు పయనిస్తోందని తెలిపారు. వాయుగుండం ప్రభావం వల్ల ఆంధప్రదేశ్, తమిళనాడు, శ్రీలంక తీర ప్రాంతాల్లో వాతావరణం వేగంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ వాయుగుండం ప్రభావంతో శని, ఆదివారాల్లో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. వాయుగుండం ప్రభావం కారణంగా ఆంధప్రదేశ్‌లోని తీర ప్రాంతాలు, రాయలసీమ జిల్లాల్లో మేఘావృత వాతావరణం నెలకొంది. ముఖ్యంగా తూర్పు దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా వర్షపాతం పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతితో పాటు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీవ్ర వాయుగుండం ప్రభావం ఏపీపై పూర్తిగా లేకపోయినా, దాని అనుబంధ ప్రభావంతో కొన్ని జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. ముఖ్యంగా బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లా, రాయలసీమ ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. రైతులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ తీవ్ర వాయుగుండం ఉత్తర శ్రీలంకలోని ట్రింకోమలీ జాఫ్నా మధ్య ప్రాంతంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటిన తర్వాత ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గంటకు సుమారు 13 నుంచి 15 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం వాయువ్య దిశగా కదులుతోందని తెలిపారు. ఈ వాయుగుండం శ్రీలంక తీరాన్ని దాటే సమయంలో ఆకాశం మేఘావృతంగా ఉండడంతో పాటూ బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. సముద్రతీర ప్రాంతాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని.. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. నైరుతి బంగాళాఖాతంలో సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో ఏపీ తీర ప్రాంతాల మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు. ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా తీర ప్రాంతాల్లో సముద్రం ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. వర్ష సూచన ఉన్న జిల్లాల్లోని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కోత దశలో ఉన్న పంటలను రక్షించుకోవాలని పేర్కొన్నారు. నీటి నిల్వలు ఏర్పడకుండా చూడాలని తెలిపారు. పంట పొలాల్లో కాలువలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నష్టాన్ని కలిగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నెల్లూరు, తిరుపతి వంటి పట్టణాల్లో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని స్థానిక యంత్రాంగం అప్రమత్తంగా ఉందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దని సూచించారు. వర్షాల కారణంగా ప్రస్తుతం ఉన్న చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. ముఖ్యంగా ఉత్తర కోస్తాలో పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉంటుందని వివరించారు. చలి ప్రభావం దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించింది. ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. అవసరమైతే సహాయక చర్యలు చేపట్టేందుకు రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు పేర్కొన్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాబోయే 24 నుంచి 48 గంటల్లో వర్ష తీవ్రత క్రమంగా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. శ్రీలంక తీరం దాటిన తర్వాత వాయుగుండం బలహీనపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. అయితే స్థానిక వాతావరణ పరిస్థితులను బట్టి కొన్ని ప్రాంతాల్లో వర్షాలు అనూహ్యంగా కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# నేటి నుండి భారత్ న్యూజిలాండ్ వన్డే సిరీస్





టీ20 ప్రపంచ కప్ ప్రారంభానికి ముందు, భారత క్రికెట్ జట్టు న్యూజిలాండ్‌తో స్వదేశంలో తమ సన్నద్ధతను పరీక్షించుకోనుంది. రెండు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది, ఆ తర్వాత మ్యాచ్‌లు ఉంటాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లు ఉండటంతో ఈ సిరీస్ ప్రత్యేకంగా మారింది. విజయ్ హజారే ట్రోఫీలో అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించిన తర్వాత, ఈ స్టార్ ఆటగాళ్లు అంతర్జాతీయ వేదికపై కూడా తమ సత్తా చాటుతారని అభిమానులు ఆశిస్తున్నారు. భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11, ఆదివారం నాడు జరగనుంది. ఈ మ్యాచ్ సిరీస్‌ను ప్రారంభిస్తుంది. రెండు జట్లు విజయంతో ప్రారంభించాలని చూస్తున్నాయి.భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11, ఆదివారం నాడు జరగనుంది. ఈ మ్యాచ్ సిరీస్‌ను ప్రారంభిస్తుంది. రెండు జట్లు విజయంతో ప్రారంభించాలని చూస్తున్నాయి. మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతుంది. టాస్ అరగంట ముందు అంటే మధ్యాహ్నం 1:00 గంటలకు వేస్తారు.భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే తొలి వన్డే మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా ప్రసారం చేస్తారు. అభిమానులు స్టార్ స్పోర్ట్స్ 1 ఛానెల్‌లో ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడవచ్చు. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన ఇటీవలి వన్డే మ్యాచ్‌ల గురించి మాట్లాడితే, టీమ్ ఇండియాదే పైచేయిగా ఉంది. గత ఐదు వన్డే మ్యాచ్‌లలో భారత్ అన్ని మ్యాచ్‌లను గెలిచింది, కొన్ని విజయాలు కూడా పెద్ద తేడాతో నమోదయ్యాయి. ఇది భారత జట్టు ఆత్మవిశ్వాసాన్ని ఖచ్చితంగా పెంచుతుంది.రెండు జట్ల స్క్వాడ్‌లు భారత్ జట్టు ఇదే – శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), శ్రేయస్ అయ్యర్ (వైస్–కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, నితీష్ కుమార్ రెడ్డి, రిషబ్ పంత్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కెఎల్ రాహుల్, రోహిత్ శర్మ, వాషింగ్టన్ సుందర్. న్యూజిలాండ్ టీం– మైఖేల్ బ్రాస్‌వెల్ (కెప్టెన్), ఆదిత్య అశోక్, జోష్ క్లార్క్సన్, డెవాన్ కాన్వే, జాక్ ఫౌల్క్స్, మిచెల్ హే, నిక్ కెల్లీ, డారిల్ మిచెల్, హెన్రీ నికోల్స్, జేడెన్ లెనోక్స్, గ్లెన్ ఫిలిప్స్, మైఖేల్ రే, విల్ యంగ్, కైల్ జేమీసన్, క్రిస్టియన్ క్లార్క్.

# కీలక రికార్డ్స్‌పై హిట్‌మ్యాన్ కన్ను

2025 ఏడాదిని ఘనంగా ముగించిన టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కొత్త సంవత్సరంలో బరిలో దిగేందుకు రెడీ అయ్యాడు. మరో రెండు రోజుల్లో ప్రారంభం కానున్న న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో హిట్‌మ్యాన్ ఆడనున్నాడు. జనవరి 11న వడోదర వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ తాజాగా వడోదరకు చేరుకున్నాడు. అయితే కొత్త ఏడాదిలో హిట్‌మ్యాన్ పలు రికార్డులు అందుకునే ఛాన్స్ ఉంది. అందులో ఒకట్రెండు ఘనతలు ఈ సిరీస్‌లోనే సాధించే అవకాశం ఉంది. రోహిత్ శర్మ ఇప్పటిదాకా 279 వన్డే మ్యాచ్‌ల్లో 49.21 సగటుతో 11516 పరుగులు చేశాడు. మరో 484 రన్స్ చేస్తే వన్డేల్లో 12వేల పరుగుల క్లబ్‌లో చేరతాడు. దీంతో ఈ మైలురాయి అందుకున్న భారత మూడో క్రికెటర్‌గా రోహిత్ అరుదైన ఘనత ఖాతాలో వేసుకుంటాడు. భారత్ నుంచి ఇప్పటిదాకా దిగ్గజం సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ ఇద్దరే వన్డేల్లో ఈ మార్క్ అందుకున్నారు. ఓవరాల్‌గా ఏడో బ్యాటర్‌గా నిలుస్తాడు.అలాగే మరో 224 పరుగులు చేస్తే, పాకిస్థాన్ మాజీ క్రికెటర్ ఇంజమామ్ ఉల్ హక్ (11739 పరుగులు)ను అధిగమిస్తాడు. ఇంకో 63 పరుగులు చేస్తే సౌతాఫ్రికా దిగ్గజం జాక్ కలీస్ (11579 పరుగులు) ను దాటేస్తాడు. ఈ ఇద్దరినీ ఇదే సిరీస్‌లో దాటేసే అవకాశం ఉంది.ఇంటర్నేషనల్ వన్డే కెరీర్‌లో హిట్‌మ్యాన్ ఇప్పటిదాకా 96సార్లు 50౦ స్కోర్లు నమోదు చేశాడు. ఇందులో 33 సెంచరీలు, 61 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే మరో ఆరు 50౦ స్కోర్లు నమోదు చేస్తే, వన్డే కెరీర్‌లో 100సార్లు 50౦ స్కోర్లు చేసిన బ్యాటర్‌గా అరుదైన రికార్డు సాధిస్తాడు.వన్డే కెరీర్‌లో రోహిత్ శర్మ ఇప్పటిదాకా 355 సిక్స్‌లు బాదాడు. ప్రస్తుతం వన్డేల్లో అత్యధిక సిక్స్‌లు బాదిన బ్యాటర్‌గా రోహిత్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే మరో 45 సిక్స్‌లు బాదితే వన్డేల్లో 400 సిక్స్‌ల మార్క్ అందుకున్న తొలి క్రికెటర్‌గా నిలుస్తాడు. 18ఏళ్ల సుదీర్ఘ ఇంటర్నేషనల్ కెరీర్‌లో రోహిత్ ఇప్పటిదాకా మూడు ఫార్మాట్లలో కలిపి 50 శతకాలు నమోదు చేశాడు. మరో ఈ లిస్ట్‌లో పదో స్థానంలో ఉన్నాడు. క్రికెట్‌లో దిగ్గజాలు బ్రియన్ లారా (53), మహేల జయవర్ధనే (54), హషీమ్ ఆమ్లా (55)కు మరో 5 సెంచరీల దూరంలో ఉన్నాడు. ఈ ఏడాది ఇంకో 6 శతకాలు బాదితే వీళ్లను అధిగమించి ఏడో స్థానానికి దూసుకెళ్లే ఛాన్స్ ఉంది.భారత్ వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), నితీశ్ కుమార్, అర్షదీప్ సింగ్, యశస్వీ జైస్వాల్





# ఇండియాలో బంగ్లాదేశ్ ఆడాల్సిందే...




వచ్చే నెలలో ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ 2026కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. అయితే బంగ్లాదేశ్ మాత్రం తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని పట్టుబడుతోంది. ఈ వివాదం వెనుక అసలు కథ ఐపీఎల్ వేలంతో మొదలైంది. కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.9.20 కోట్లకు కొనుగోలు చేసిన బంగ్లా ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను వదిలేయాలని బీసీసీఐ ఆదేశించింది. పొరుగు దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, మైనారిటీలపై దాడుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు.ముస్తాఫిజుర్‌ను పంపేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బంగ్లాదేశ్, తమ ఆటగాళ్లకు భారత్‌లో రక్షణ ఉండదని ఆరోపిస్తూ ఐసీసీకి రెండు లేఖలు రాసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకలోని కొలంబోకు మార్చాలని కోరింది. అయితే బెంగళూరులో జరిగిన ఒక సమావేశం తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ అభ్యర్థనలో పస లేదని తేల్చి చెప్పారు. ఐసీసీ కూడా బంగ్లాదేశ్‌కు స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. భారత్‌లో భద్రతా పరమైన ముప్పు ఏమీ లేదని, షెడ్యూల్ ప్రకారం కోల్‌కతా, ముంబైలలో ఆడాల్సిందేనని స్పష్టం చేసింది.బంగ్లాదేశ్ జట్టు కోల్‌కతాలో మూడు, ముంబైలో ఒక మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఒకవేళ భద్రత కారణాలు చెబుతూ భారత్‌కు రాకపోతే, ఆ మ్యాచ్ పాయింట్లను ప్రత్యర్థి జట్లకు కేటాయిస్తామని ఐసీసీ హెచ్చరించినట్లు సమాచారం. పాకిస్థాన్ కోసం అమలు చేసిన హైబ్రిడ్ మోడల్ తమకు కూడా వర్తింపజేయాలని బంగ్లాదేశ్ కోరినప్పటికీ, ఐసీసీ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. బీసీసీఐ ఇప్పటికే క్రీడాకారులకు అత్యున్నత స్థాయి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది.బంగ్లాదేశ్ క్రీడా శాఖ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. దేశ గౌరవాన్ని పణంగా పెట్టి భారత్‌లో ఆడబోమని ఆయన ప్రకటించారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాలను కూడా నిషేధించారు. ఈ పరిణామాలు రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఐసీసీ అధ్యక్షుడు జై షా నేతృత్వంలో ఈ సమస్య ఎలా పరిష్కారం అవుతుందో చూడాలి. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ మొదలుకానుండటంతో, బంగ్లాదేశ్ తన తుది నిర్ణయాన్ని ఈ వారంలోనే ప్రకటించే అవకాశం ఉంది.

# అనుష్క శర్మ చాలా ప్రత్యేకమైన క్రీడాకారిణి

## • గుజరాత్ జెయింట్స్ కెప్టెన్ ఆష్లే గార్డ్‌నర్

డబ్ల్యూపీఎల్ 2026లో భాగంగా యూపీ వారియర్స్‌తో జరిగిన హై–స్కోరింగ్ మ్యాచ్‌లో 10 పరుగుల తేడాతో గెలిచిన తర్వాత గుజరాత్ జెయింట్స్ కెప్టెన్ ఆష్లే గార్డ్‌నర్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ విజయం జట్టులో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని ఆమె పేర్కొన్నారు.మ్యాచ్ అనంతరం గుజరాత్ జెయింట్స్ కెప్టెన్ ఆష్లే గార్డ్‌నర్ మాట్లాడుతూ.. "ఈ మైదానంలో పరుగులు ఎంత వేగంగా వస్తాయో ఈ మ్యాచ్ నిరూపించింది. 11 ఓవర్లు ముగిసే సమయానికే, మేము కనీసం 200 పరుగులు సాధించాలని నిర్ణయించుకున్నాం. ఫోబ్ లిచ్‌ఫీల్డ్ బ్యాటింగ్ చేస్తున్న తీరు చూస్తుంటే అది తప్పనిసరి అనిపించింది. మేము బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ మంచి ప్రదర్శన చేశాం, కానీ మా ఫీల్డింగ్ అద్భుతంగా సాగింది. అదే చివరికి మ్యాచ్ ఫలితంలో తేడా చూపింది" అని గార్డ్‌నర్ విశ్లేషించారు.అరంగేట్ర మ్యాచ్‌లోనే మెరిసిన యువ ప్లేయర్ అనుష్క శర్మ గురించి గార్డ్‌నర్ ప్రత్యేకంగా మాట్లాడారు. "అనుష్క చాలా ప్రత్యేకమైన క్రీడాకారిణి. ఇప్పటి వరకు ఆమెను కేవలం నెట్స్‌లో మాత్రమే చూశాను. కానీ మైదానంలో ఆమెతో కలిసి బ్యాటింగ్ చేయడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఆమె ఆటను చాలా సింపుల్‌గా ఉంచుతుంది, అలాగే మైదానంలో అన్ని వైపులా షాట్లు ఆడగలదు. అంత చిన్న వయసులో అంత ధైర్యంగా ఆడటం నన్ను ఆకట్టుకుంది" అని కొనియాడారు.యూపీ బ్యాటర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ విధ్వంసాన్ని ఆపడం తమకు సవాల్‌గా మారిందని గార్డ్‌నర్ అంగీకరించారు. "లిచ్‌ఫీల్డ్ ప్రమాదకరమైన ప్లేయర్. ఆమెను ఆపడానికి మేము తీవ్రంగా ప్రయత్నించాం. జార్జియా వేర్‌హామ్ అద్భుతంగా బౌలింగ్ చేసింది. లిచ్‌ఫీల్డ్ వికెట్ పడగానే మ్యాచ్ మా వైపు మలుపు తిరిగింది. మా బౌలింగ్‌లో మంచి డెప్త్ ఉంది, ఎవరికి బంతి ఇచ్చినా వికెట్ తీస్తారనే నమ్మకం నాకుంది" అని ధీమా వ్యక్తం చేశారు.

# చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్



ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యధిక పరుగులు బాదిన భారత క్రికెటర్‌గా నిలిచింది. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 20 పరుగులు చేసిన హర్మన్ ఈ రికార్డు సాధించింది. ఈ క్రమంలోనే యంగ్ బ్యాటర్ షఫాలీ వర్మను హర్మన్ అధిగమించింది.నవీ ముంబయి వేదికగా ముంబయి–ఆర్సీబీ మ్యాచ్‌తో ఈ ఎడిషన్ డబ్ల్యూపీఎల్ షురూ అయ్యింది. ఈ మ్యాచ్‌లో ముంబయి తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఇందులో హర్మన్ దూకుడుగా ఆడే క్రమంలో 20 పరుగులకు పెవిలియన్ చేరింది. అయితే అంతకంటే ముందే 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హర్మన్ ఈ ఘనత అందుకుంది. దీంతో హర్మన్ (871 పరుగులు) డబ్ల్యూపీఎల్‌లో అత్యధిక పరుగుల సాధించిన భారత క్రికెటర్‌గా నిలిచింది. ఆమె తర్వాత దిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ షఫాలీ వర్మ (865 పరుగులు) రెండో స్థానంలో కొనసాగుతోంది.కాగా, 2023లో డబ్ల్యూపీఎల్ ప్రారంభమైంది. ఇందులో హర్మన్ ఇప్పటిదాకా 28 మ్యాచ్‌ల్లో 39.59 సగటుతో 871 పరుగులు చేసింది. ఇందులో 8 హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. 95 పరుగులు అత్యధిక స్కోర్‌గా ఉంది. అటు షఫాలీ వర్మ 27 మ్యాచ్‌ల్లో 36 సగటుతో 865 పరుగులు చేసింది. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే ఓవరాల్‌గా ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన లిస్ట్‌లో నాట్ సీవర్ టాప్‌లో ఉంది. ఆమె 30 మ్యాచ్‌ల్లో 1031 పరుగులు చేసింది. అలాగే ఈ టోర్నీలో ఇప్పటిదాకా 1000 రన్స్ మార్క్ అందుకున్న ఏకైక క్రికెటర్ కూడా నాట్ సీవరే. ఇదే మ్యాచ్‌లో ఆర్సీబీ బౌలర్ లారెన్ బెల్ కూడా అరుదైన ఘనత సాధించింది. బుల్లెట్‌లాంటి బంతులతో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టడంలో సక్సెస్ అయ్యింది. ఆమె నాలుగు ఓవర్ల స్పెల్‌లో 3.50 ఎకనామీతో 14 పరుగులే ఇచ్చి 1 వికెట్ తీసుకుంది. ఇందులో ఒక మెయిడెన్ కూడా ఉండడం విశేషం. అలాగే తన స్పెల్‌లో ఏకంగా 19 బంతులను డాట్ బాల్స్‌గా మలిచింది.ఈ క్రమంలోనే లారెల్ అద్భుత ఘతన అందుకుంది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక డాట్ బాల్స్ వేసిన రెండో బౌలర్‌గా నిలిచింది. అయితే ఈ రికార్డు షబ్నిమ్ ఇస్మాయిల్ పేరిట ఉంది. ముంబయి ఇండియన్స్ తరపున ఇస్మాయిల్ సింగిల్ ఇన్నింగ్స్‌లో 20 బంతులను డాట్ బాల్స్‌గా మలిచింది. ఇక మ్యాచ్‌విషయానికొస్తే, ఆర్సీబీ ఉత్కంఠ విజయం అందుకుంది. 155 పరుగుల లక్ష్యన్ని ఆర్సీబీ 7 వికెట్ల నష్టానికి ఓవర్లన్నీ (20) ఆడి అందుకుంది. ముఖ్యంగా ఆఖరి ఓవర్లో 18 పరుగులు చేయాల్సిన దశలో నదైన్ డి క్లెర్క్ (63లి పరుగులు) అద్భుతంగా పోరాడింది. తొలి రెండు బంతులు డాట్ ఆడినా, ఆ తర్వాత నాలుగు బంతులకు వరుసగా 6,4,6,4 బాది ఆర్సీబీకి అద్భుతమైన విజయం అందించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లలో 154–6 స్కోర్ చేసింది. సజీవన్ సజన (45 పరుగులు, 25 బంతుల్లో), నికొలే కేరీ (40 పరుగులు) రాణించారు.

TO-DAY TELANGANA Telugu News Paper
ఈనాడు తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం



# నేను డాక్టర్‌ని.. సిస్టర్‌ను కాను

## విలేకరికి శ్రీలీల ఫన్నీ రిప్లై

టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ప్రస్తుతం తన కోలీవుడ్ డెబ్యూ మూవీ 'పరాశక్తి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్ సరసన ఆమె నటించిన ఈ చిత్రం శనివారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ చిత్ర ప్రమోషన్స్ కోసం కేరళలోని కొచ్చికి శ్రీలీల వెళ్లగా.. అక్కడ జరిగిన ప్రెస్ మీట్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. సినిమా ప్రమోషన్స్ సందర్భంగా ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను ఫ్లర్ట్ చేస్తూ సరదాగా అడిగిన ప్రశ్నలు, దానికి ఆమె ఇచ్చిన క్యూట్ రియాక్షన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను పలకరిస్తూ మీకు తమిళం వచ్చా అని అడగగా, ఆమె అవును వచ్చు అని సమాధానమిస్తుంది. అనంతరం ఆ రిపోర్టర్ శ్రీలీల అందాన్ని పొగుడుతూ.. మిమ్మల్ని మొదటిసారి నేరుగా చూస్తున్నాను, మీరు చాలా అందంగా ఉన్నారు అని చెప్పడంతో ఆమె ఒక్కసారిగా సిగ్గుపడుతూ నవ్వేశారు. అయితే వెంటనే ఆ రిపోర్టర్ ట్విస్ట్ ఇస్తూ.. మీరు నాకు ఒక సిస్టర్ లాగా అనిపిస్తున్నారు అని అనడంతో, శ్రీలీల తనదైన శైలిలో.. తాను మెడికల్ స్టూడెంట్ అన్న విషయాన్ని గుర్తు చేస్తూ.. నేను డాక్టర్‌ను, సిస్టర్‌ను (నర్సును) కాదు అంటూ చమత్కరించారు. శ్రీలీల ఇచ్చిన ఈ ఫన్నీ కౌంటర్‌తో అక్కడ నవ్వులు పూశాయి. ప్రస్తుతం ఈ క్యూట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# నాన్నే నా దేవుడు..

## తండ్రిపై ప్రేమను చాటుకున్న అల్లు అర్జున్




ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ 77వ పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. తన జీవితంలో దేవుడికి అత్యంత దగ్గరైన వ్యక్తి తన తండ్రేనంటూ ఆయనపై ఉన్న ప్రేమను, గౌరవాన్ని చాటుకున్నారు. ఈ మేరకు తన తండ్రితో కలిసి కొత్తగా ప్రారంభించిన అల్లు సినిమాస్ వద్ద దిగిన ఒక అందమైన ఫొటోను అల్లు అర్జున్ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. నా జీవితంలో దేవుడికి అత్యంత దగ్గరైన వ్యక్తి మీరే. మీరు ఎల్లప్పుడూ ఆనందంగా జీవించాలి" అని తన పోస్టులో పేర్కొన్నారు.

గీతా ఆర్ట్స్ వ్యవస్థాపకుడిగా అల్లు అరవింద్ టాలీవుడ్‌లో అత్యంత విజయవంతమైన నిర్మాతల్లో ఒకరిగా పేరుగాంచారు. ఆయన నిర్మించిన చిత్రాలలో 'పసివాడి ప్రాణం', 'జల్సా', 'గజిని', 'మగధీర', 'సరైనోడు', 'అల వైకుంఠపురములో' వంటి ఎన్నో బ్లాక్‌బస్టర్లు ఉన్నాయి. ఇక అల్లు అర్జున్ కెరీర్ విషయానికొస్తే, ఆయన ప్రముఖ దర్శకుడు సుకుమార్ దర్శకత్వం వహించిన 'పుష్ప 2: ది రూల్' చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆయన పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. దర్శకుడు త్రివిక్రమ్‌తో కలిసి ఒక పౌరాణిక చిత్రంలో నటించనుండగా, ఇది 2027 ఫిబ్రవరిలో సెట్స్ పైకి వెళ్లనున్నట్లు సమాచారం. దీంతో పాటు 'పుష్ప3' సుకుమార్ దర్శకత్వంలో రానుంది. అలాగే స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ చిత్రంలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది.

# టిక్కెట్ల ధరల పెంపునకు సర్కార్ గ్రీన్ సిగ్నల్




### 12 వస్తోన్న మనశంకరవరప్రసాద్ గారు

'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్‌తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జనవరి 11న స్పెషల్ ప్రీమియర్‌కు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షోను ప్రదర్శించాల్సి ఉంటుంది. జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని తెలుపుతూ జీవో జారీ చేసింది. ఈ చిత్రం టికెట్ ధరలు పెంచుకునేందుకు ఇప్పటికే ఏపీలో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అక్కడ స్పెషల్ ప్రీమియర్ షో టికెట్ ధర రూ.500 కాగా (జీఎస్టీతో కలిపి).. సింగిల్ స్క్రీన్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.125 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశాన్ని ఏపీ ప్రభుత్వం కల్పించింది. చిరంజీవి సరసన




### ప్రజల జేబులు కొల్లగొట్టిన రాజాసాబ్

# తొలిరోజే 112 కోట్లు వసూళ్లు

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందిన హారర్ కామెడీ చిత్రం 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ సినిమా మొదటి రోజు వసూళ్లపై చిత్రబృందం తాజాగా స్పందించింది. ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. దీంతో ఈ సినిమా తొలి రోజున ప్రపంచవ్యాప్తంగా రూ. 112 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. బాహుబలి 2, సాహో, ఆదిపురుష్, సలార్, మరియు కల్కి చిత్రాల తర్వాత ప్రభాస్ ఖాతాలో చేరిన ఆరో రూ. 100 కోట్ల ఓపెనర్ ఇది. దీంతో ఇండియాలో ఈ ఘనత సాధించిన ఏకైక హీరోగా ప్రభాస్ చరిత్ర సృష్టించారు. తెలుగు రాష్ట్రాల్లో రూ. 58 కోట్ల వసూళ్లను సాధించగా.. కర్ణాటక / ఇతర రాష్ట్రాలలో రూ. 18 కోట్లు, ఓవర్సీస్‌లో రూ.36 కోట్లు రాబట్టినట్లు సమాచారం.

------

# సంక్రాంతికి అమెజాన్‌లో దండోరా రిలీజ్




తెలంగాణ పల్లెటూరి నేపథ్యం, కుల వివక్ష వంటి సున్నితమైన సామాజిక అంశంతో తెరకెక్కిన 'దండోరా' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమాపై, విడుదలకి ముందు నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని పెంచాయి. అయితే థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 14 నుంచి తెలుగుతో పాటు తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించగా.. మురళీకాంత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తెలంగాణలోని తుళ్లూరు అనే గ్రామం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఆ ఊరిలో కుల వివక్ష వేళ్లూనుకుపోయి ఉంటుంది. ఎంతలా అంటే, తక్కువ కులానికి చెందిన వారు మరణిస్తే వారి అంత్యక్రియలు కూడా ఊరికి దూరంగా, ఎవరికీ కనిపించని చోట నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అగ్ర కులానికి చెందిన రైతు శివాజీ (శివాజీ) హఠాత్తుగా మరణిస్తాడు. అయితే కొన్ని కారణాల వల్ల ఆయన శవాన్ని అగ్రకుల స్మశాన వాటికలో దహనం చేయడానికి వీల్లేదని ఆ కుల పెద్దలు అడ్డుతగులుతారు. దీంతో తన తండ్రికి గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించాలని కొడుకు విష్ణు (నందు), కూతురు సుజాత (మనికా చిక్కాల), ఊరి సర్పంచ్ (నవదీప్) కలిసి పోరాటం మొదలుపెడతారు. అయితే సొంత కులమే శివాజీని ఎందుకు వెలివేసింది? తక్కువ కులానికి చెందిన రవి (రవికృష్ణ) హత్యకు, ఈ కుల రాజకీయాలకు సంబంధం ఏంటి? వేశ్య శ్రీలత (బిందుమాధవి) పాత్ర శివాజీ జీవితాన్ని ఎలా మార్చింది? చివరికి శివాజీ అంత్యక్రియలు సజావుగా సాగాయా లేదా? అనేదే మిగతా కథ.

# 'శ్రీనివాస మంగాపురం' ఫస్ట్ లుక్

## ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి టాలీవుడ్‌లోకి జయకృష్ణ ఎంట్రీ

సూపర్ స్టార్ మహేశ్ బాబు కుటుంబం నుంచి మరో హీరో టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నాడు. మహేశ్ బాబు అన్నయ్య, దివంగత నటుడు రమేశ్ బాబు కుమారుడు ఘట్టమనేని జయకృష్ణ హీరోగా ఎంట్రీ ఇస్తుండడం తెలిసిందే. జయకృష్ణ నటిస్తున్న తొలి చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను మహేశ్ బాబు శనివారం సోషల్ మీడియా వేదికగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయకృష్ణకు, చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. "'శ్రీనివాస మంగాపురం' ఫస్ట్ లుక్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. హీరోగా పరిచయమవుతున్న జయకృష్ణకు ఆల్ ది బెస్ట్. బలమైన టీమ్, ఆసక్తికరమైన ఆరంభం.. చిత్ర యూనిట్ మొత్తానికి నా శుభాకాంక్షలు" అని మహేశ్ బాబు తన పోస్టులో పేర్కొన్నారు. ఈ చిత్రానికి '=ఆ 100' ఫేమ్ అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. వైజయంతీ మూవీస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, సీకే పిక్చర్స్ వంటి ప్రఖ్యాత నిర్మాణ సంస్థలు ఈ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉన్నాయి. ఘట్టమనేని మూడో తరం వారసుడి ఎంట్రీ, దానికి తోడు ఇంత పెద్ద టీమ్ తోడవ్వడంతో సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి.

